


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1






సంపుటి : 14 సంచిక :86 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 26-03-2026 పేజీలు :12 వెల :03/-


## భారత్‌కు ప్రత్యేక గౌరవం ఉంది, పాక్‌లా దళారీ దేశం కాదు –జైశంకర్



న్యూఢిల్లీ: పాకిస్థాన్‌ను 'దళారీ' దేశంగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అభివర్ణించారు. పాకిస్థాన్‌లాగా భారతదేశం ఎప్పుడూ మధ్యవర్తిత్వం నెరపే దేశం, దళారీ దేశం కాదని అన్నారు. పాకిస్థాన్‌ను 'దళారీ' దేశంగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అభివర్ణించారు. పాకిస్థాన్‌లాగా భారతదేశం ఎప్పుడూ మధ్యవర్తిత్వం నెరపే దేశం, దళారీ దేశం కాదని అన్నారు.పశ్చిమాసియాలో నెలకొన్ని ఉద్రిక్తతలపై కేంద్రం నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి.పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికేలా వాషింగ్టన్-టెహ్రాన్‌తో మధ్యవర్తిత్వం వహించేందుకు పాక్ ముందుకు రావడంపై అఖిలపక్ష సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్టు చెబుతున్నారు. దీనిపై జైశంకర్ స్పందిస్తూ, పాకిస్థాన్ దళారీ దేశమని అన్నారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో భారత్ దళారీ దేశంగా వ్యవహరించదని చెప్పారు. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారానికి చేరుకోవడంతో మధ్యవర్తిత్వం వహించడానికి పాక్ ఉత్సాహం కనబరుస్తోంది. చర్చలకు ఆతిథ్యం ఇచ్చేందుకు తాము సిద్ధమని పాక్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్ ఎందుకు మౌనంగా ఉందని విపక్షాలు ప్రశ్నించినప్పుడు, భారత్‌కు ప్రత్యేక గౌరవం ఉందని, ఎన్నడూ దళారీ దేశంగా వ్యవహరించదని జైశంకర్ వ్యాఖ్యానించారు.

## పాకిస్థాన్‌కు ఇరాన్ భారీ షాక్



పాకిస్థాన్‌కు ఇరాన్ భారీ షాకిచ్చింది. పాక్‌కు వెళ్తున్న ఒక కంటైనర్ షిప్‌ను హార్ముజ్ జలసంధి దాటకుండా ఇరాన్ దళాలు నిలిపేశాయి. యూఏఈ షార్జా నుంచి కరాచీ వైపు వెళ్తున్న ఈ నౌకను నిలిపేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తెలిపింది. అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కారణంగా హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదవ వంతు ఈ జలసంధి గుండా వెళుతుంది. యుద్ధం మొదలైన తర్వాత ఈ మార్గంలో వెళ్తున్న ట్యాంకర్లను ఇరాన్ టార్గెట్ చేస్తోంది. దీంతో నౌకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ మార్గం గుండా ఏ నౌక ప్రయాణించడానికైనా ఇరాన్ అనుమతి, సమన్వయం అవసరమని చెప్పారు. హార్ముజ్ గుండా స్వేచ్ఛాయుత నౌకయానాన్ని తామే నిర్వహిస్తామని ఇరాన్ ప్రకటించింది. శత్రువులతో సంబంధం లేని నౌకల్ని అనుమతిస్తున్నాట్లు ఇరాన్ ఇటీవల ప్రకటించింది.

## హెబియస్ కార్పస్ పిటిషన్ కొట్టివేత




మేజర్ యువతి తనకు నచ్చిన వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుని భర్తతో కలిసి ఉంటే అది అక్రమ సంబంధం కిందకు రాదని హైకోర్టు పేర్కొంది. దీనిపై హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయడానికి వీల్లేదంది. తన కుమార్తెను ఆనందబాబు అనే వ్యక్తి అక్రమంగా నిర్బంధించారని ఆ యువతి తల్లిదండ్రులు వేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రారు, జస్టిస్ గేదెల తుహిన్ కుమార్‌తో కూడిన ధర్మాసనం కొట్టేస్తూ తీర్పు చెప్పింది. అమరావతి విట్ విద్యా సంస్థలో బిటెక్ రెండో ఏడాది చదువుతున్న తమ కుమార్తె ఆచూకీ తెలియడం లేదంటూ ఆమె తల్లిదండ్రులు పిటిషన్ వేశారు. రోజువారి కూలీ అయిన ఆనందబాబు అనే వ్యక్తి అక్రమంగా నిర్బంధించారని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు యువతిని కోర్టులో హాజరుపర్చారు. యువతి మైనర్‌గా ఉన్నప్పుడు ఆనందబాబు అత్యాచారం చేశాడని, గర్భస్రావం చేసిన ఆధారాలు ఉన్నాయని తల్లిదండ్రులు చెప్పారు. ఆ యువతి తాను ఆనందబాబును ప్రేమించినట్లు, ఇద్దరూ ఇష్ట ప్రకారమే పెళ్లి చేసుకున్నట్లు తెలిపింది. ఆమె కోరిక మేరకు ఆనందబాబుతో ఉండేందుకు ధర్మాసనం అనుమతినిచ్చింది. పిటిషన్‌ను కొట్టేస్తూ తీర్పు చెప్పింది.

## బెంగళూరు, రాజస్థాన్‌లో యాజమాన్య మార్పు

ఆదిత్యా బిర్లా గ్రూప్స్ చేతికి చాలెంజర్స్

సోమానీ, వాల్‌మార్ట్‌కు రాయల్స్

జైపూర్: ఐపిఎల్ ప్రారంభానికి ముందు ఈ లీగ్ తొలి సీజన్ విజేత రాజస్థాన్ రాయల్స్‌తో పాటు 18వ సీజన్‌లో కప్పు కొట్టిన డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల అమ్మకం ప్రక్రియ కొలిక్కి వచ్చింది. రాజస్థాన్, బెంగళూరు జట్లు ఐపిఎల్ చరిత్రలోనే భారీ ధరకు అమ్ముడుపోయాయి. అమెరికాకు చెందిన వ్యాపారవేత్త కల్ సోమానీతో పాటు వాల్‌మార్ట్ ఫ్యామిలీ(రాబ్ వాల్టన్), హ్యాంప్ ఫ్యామిలీ రాయల్స్‌ను 1.63 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 15,300 కోట్లు)కు దక్కించుకుంది. ఇక ఆదిత్యా బిర్లా గ్రూప్(ఎబిజి), బ్లాక్‌స్టోన్, డేవిడ్ బ్లిట్జర్స్ బోల్ట్ వెంచర్స్‌తో పాటు ప్రముఖ మీడియా దిగ్గజం టైమ్స్ ఆఫ్ ఇండియాతో కూడిన కన్సార్టియం ఆర్సీబీని 1.78 బిలియన్ డాలర్ల (రూ.16,700 కోట్లు)కు సొంతం చేసుకున్నాయి. బిసిసిఐ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. 2021లో బిసిసిఐ నిర్వహించిన కొత్త ఫ్రాంచైజీల వేలంలో సంజీవ్ గొయెంకా సారథ్యంలోని ఆర్‌పీఎస్‌జీ లక్నో జట్టును రూ. 7వేల కోట్లకు కొనుగోలు చేయడమే ఇప్పటిదాకా రికార్డు. తాజా డీల్ అందుకు రెండింతలుండటం గమనార్హం. నాలుగు సంస్థలతో కూడిన ఆర్సీబీ కన్సార్షియం.. యూనైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్(యుఎస్ఎల్) నుంచి పూర్తిస్థాయి యాజమాన్య హక్కులను సొంతం చేసుకోనుంది. దీంతో ఐపిఎల్ ప్రారంభ దశ నుంచి ఈ లీగ్‌లో భాగమైన ఈ రెండు జట్ల విలువ భారీగా పెరిగింది.నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. 2021లో బిసిసిఐ నిర్వహించిన కొత్త ఫ్రాంచైజీల వేలంలో సంజీవ్ గొయెంకా సారథ్యంలోని ఆర్‌పీఎస్‌జీ లక్నో జట్టును రూ. 7వేల కోట్లకు కొనుగోలు చేయడమే ఇప్పటిదాకా రికార్డు. తాజా డీల్ అందుకు రెండింతలుండటం గమనార్హం. నాలుగు సంస్థలతో కూడిన ఆర్సీబీ కన్సార్షియం.. యూనైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్(యుఎస్ఎల్) నుంచి పూర్తిస్థాయి యాజమాన్య హక్కులను సొంతం చేసుకోనుంది. దీంతో ఐపిఎల్ ప్రారంభ దశ నుంచి ఈ లీగ్‌లో భాగమైన ఈ రెండు జట్ల విలువ భారీగా పెరిగింది. 2008లో రాజస్థాన్ విలువ రూ. 320 కోట్లు కాగా ఇప్పుడది రూ. 15 వేల కోట్లుగా ఉంది. అప్పుడు బెంగళూరు విలువ రూ. 446 కోట్లుగా ఉంటే తాజా డీల్‌లో అది రూ. 16 వేల కోట్లకు పైమాటే. ప్రపంచ క్రీడా యవనికపై ఐపిఎల్ బ్రాండ్ ఏస్థాయిలో ఉందో చెప్పడానికి ఈ తాజా ఒప్పందమే నిదర్శనం.

## దళిత క్రిస్టియన్‌లను ఎస్‌సి జాబితాలో చేర్చాలి




దళిత క్రిస్టియన్‌లను ఎస్‌సిలుగా పరిగణించొద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:పరిశీలించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సుప్రీంకోర్టులో అప్పీలు చేయాలని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. క్రైస్తవ మతంలో కులాలు ఉండవని, అందువల్ల దళిత క్రిస్టియన్‌లను ఎస్‌సిలుగా పరిగణించొద్దని మంగళవారం వెలువరించిన తీర్పులో సుప్రీంకోర్టు పేర్కొనడం బాధాకరమన్నారు. ఏ మతంలో ఉన్నా దళితులు అస్పృశ్యతకు, అంటరానితనానికి, వివక్షకు గురవుతూనే ఉన్నారని వివరించారు. క్రైస్తవ మతంలోకి మారిన వారిని సైతం అగ్రకులాలవారు దళితులుగానే పరిగణించి చిన్నచూపు చూస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రూపాల్లో వివక్షను ప్రదర్శిస్తున్నారని, కులవివక్షతో దాడులు జరుగుతున్నాయని వివరించారు. క్రైస్తవంలో సైతం వేర్వేరు కులాల వారు తమ ఉనికిని చాటుకుంటున్నారని తెలిపారు. ఎస్‌సి జాబితాలో ఉన్న వారందరూ కులవివక్షకు, అంటరానితనానికి గురవుతున్నవారేనని వివరించారు. ఏ మతంలో ఉన్నా ఇది మాసిపోవడం లేదని పేర్కొన్నారు. అందువల్ల దళిత క్రిస్టియన్‌లను కూడా ఎస్‌సిలుగా పరిగణిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

## అంతం కాదిది –ఆరంభం



డ్రగ్స్, గంజాయి కట్టడిలో ప్రభుత్వ విఫలం. పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. జీపు జాతా ముగింపు సభలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న సారా వ్యతిరేక ఉద్యమానికి నాంది పలికి రాష్ట్ర వ్యాప్త పోరాటానికి శ్రీకారం చుట్టిన దూబగుంట రోశమ్మ, గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువతను చైతన్య పరుస్తున్న నేపథ్యంలో నెల్లూరులో గంజాయి ముఠా చేతిలో దారుణ హత్యకు గురైన పెంచలయ్య ఆశయాల సాధనకు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, ప్రజానాట్యమండలి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రామన్న అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలులేని సమాజాన్ని నిర్మించుకుందామని, యువతరాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 95వ వర్థంతిని పురస్కరించుకుని, అమరవీరుల స్ఫూర్తితో 'డ్రగ్స్ అంతం-ప్రజాసంఘాల పంతం నేటి, రేపటి యువతను కాపాడుకుందాం' అనే నినాదాలతో నెల్లూరు జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించిన జీపు జాతా బుధవారంతో ముగిసింది.

## పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవు : కేంద్రం



న్యూఢిల్లీ : పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవు అని బుధవారం కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బుధవారం పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ పెట్రోల్ డీజిల్ ధరలలో ఎటువంటి పెరుగుదల లేదని, వాటి ధరలు పెరగవని ఆమె తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయనే పుకార్లు నమ్మవద్దని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వశాఖ వెల్లడించింది.

## రూపీ మరో 23 పైసలు డౌన్



దేశీయ కరెన్సీ విలువ మరింత క్షీణించింది. డాలర్‌కు డిమాండ్ కొనసాగుతుండటంతో ఇతర కరెన్సీలు ఢీలాపడుతున్నాయి. దేశీయ కరెన్సీ విలువ మరింత క్షీణించింది. డాలర్‌కు డిమాండ్ కొనసాగుతుండటంతో ఇతర కరెన్సీలు ఢీలాపడుతున్నాయి. ఇదే క్రమంలో రూపాయి చారిత్రక కనిష్ఠ స్థాయికి జారుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 23 పైసలు పతనం చెంది ఆల్‌టైం కనిష్ఠ స్థాయి 93.76 వద్ద ముగిసింది. క్రూడాయిల్ ధరలు మళ్లీ భగ్గుమనడం, ఎఫ్ఐఐలు నిధులు వెనక్కి తీసుకోవడం, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండటం రూపాయి పతనానికి ఆజ్యంపోసినట్టు ఫారెక్స్ డీలర్ వెల్లడించారు.

## కుప్పకూలిన పసిడి, వెండి



బిజినెస్ : సాధారణంగా బంగారం ధరలు పెరగడం తప్ప తగ్గడం చాలా వరకు జనాలు చూసి ఉండరు. గత రెండు, మూడేళ్ల క్రితం తులం బంగారం ధర రూ.60 వేలుగా ఉండగా ఇప్పుడు ఇది రూ.1,50 లక్షల వరకు చేరింది. కానీ గడిచిన గత వారం రోజుల్లో ఏకంగా బంగారం ధరలు పాతాళానికి పడిపోయాయి. ఇది బంగారం మార్కెట్‌లో బిగ్ ఎర్త్ క్వాక్ అనే చెప్పవచ్చు. ఎందుకంటే గత 43 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఈ సారి బంగారం ధరలు కుప్పకూలాయి.

# భానుడి తాపానికి ప్రజల గురికాకండి -ఎస్సై శ్రీకాంత్

**భానుడి వేడికి ఖాళీగాబజారులు దర్శనం**






**దొర్నిపాడు మార్చి 25 పల్లె వెలుగు న్యూస్**

రాష్ట్రంలో గత మూడు రోజుల నుండి ఎండ తీవ్రత వల్ల ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందునదొర్నిపాడు మండల ప్రజలు భానుడి తాపానికి గురి కావద్దని ఎస్ఐ శ్రీకాంత్ ప్రజలనుకోరారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలుఉదయం 11 గంటలనుండి ఇంటికి పరిమితం కావాలని కోరారు, ప్రస్తుతం దొర్నిపాడు లో 39.2 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయిందన్నారు, రాష్ట్ర ప్రకృతి వైఫల్యాల విభాగం ఏపీ,ఎస్ ,డి,ఎం,ఏ వారి సమాచారం మేరకు ప్రజలు ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు,ప్రతి ఒక్కరూ చల్లని మజ్జిగ లాంటి పానీయాలు తీసుకుంటూ ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు, ఎంతో ముఖ్యమైన పని ఉంటే తప్ప బయట తిరగరాదన్నారు, చిన్న పిల్లలు నీటి కుంటలవద్దకు, బయట తిరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# లింగాపురంలో ఉచిత పశు వైద్య శిబిరం







**బండి ఆత్మ కూరు పల్లె వెలుగు మార్చి 25 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆత్మకూర్ మార్కెట్ యార్డు కమిటీ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించగా మార్కెట్ యార్డు చైర్మన్ వంగాల వెంకట కృష్ణారెడ్డి ప్రారంభించారు. శిబిరంలో 40 పశువులకు గర్భ సంబంధిత ఎదకు రాని పశువులు,చూడి పరీక్షలు, తిరిగి సమస్యలకు చికిత్సలు చేశారు. చికిత్సల అనంతరం రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 100 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు చేయడం జరిగింది. దూడలకు,గేదెలకు, జీవాలకు నట్టల నివారణ మందులు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి, సూపర్వైజర్ సుభాష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు సిద్దయ్య, నాగేశ్వరరెడ్డి,మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు అమరుద్, శేషమ్మ,గ్రామ నాయకులు హేమ సుందర్ రెడ్డి,నంద్యాల కృష్ణారెడ్డి,పిట్టం కృష్ణారెడ్డి, సద్దాం హుస్సేన్, పరశురాం రెడ్డి,మోత్కూరు, బండి ఆత్మకూరు పశు వైద్యులు కిషోర్ కుమార్ రెడ్డి, అనూష, జేవివో లక్ష్మీనారాయణ సునీల్ కుమార్, ఆహోలు అర్జున్,సతీష్, శివశంకర్ రెడ్డి, గోపాలమిత్ర శంకర్, సుధాకర్ రెడ్డి మార్కెట్ యార్డ్ సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.

# శ్రీ పూజశ్రీ బలరామయ్య స్వామి ఆశ్రమాన్ని శ్రీ గీత మందిరంగా మార్పు





**దొర్నిపాడు మార్చ్ 25 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో గత 75 సంవత్సరాల క్రితం గ్రామ ప్రజలు ,పెద్దల సహకారంతో శ్రీ బలరామయ్య స్వామి ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడ మైనది, అయన ఉన్నన్ని రోజులు ఏంతో గొప్పగా పూజలు, సత్సంగాలు గురువు ఆధ్వర్యంలో జరిగినవి కాలక్రమేన గురువుస్వర్గస్తులైన తరవాత ఆశ్రమము నిరుపయోగంగామారి శిధ్ధిలావస్థకు చేరినతరుణంలో. పట్టాభి స్వామి వారిసలహా మేరకు ఆశ్రమాన్ని పునరుద్ధరించి నూతనంగా దానిని "శ్రీ గీతా మందిరం పేరుతో నిర్మాణం" చేయుటకు గ్రామస్తులందరూ కలిసి నిర్ణయించడము జరిగినది అని కమిటీ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ25/03/2026. వ తేదీన శ్రీ పరాభవ నామ సంవత్సరముబుధవారము ఉదయం గం 09:30 నిలకుశు భలగ్నముయందు,పూజ కార్యక్రమం,గీతాపారాయణలో ప్రజలందరూ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ కృష్ణ పరామాత్ముని కృపకు పాత్రులు కాగలరని కోరారు, మందిర నిర్మాణానికి దాతలు ధన వస్తు రూపేన సహకరించి శ్రీకృష్ణ పరమాత్ముని కృపకు పాత్రులు కాగలరని గ్రామ పెద్దలు ప్రజలు కమిటీ సభ్యులు కోరారు.

# నంద్యాల మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**పారిశుధ్యం, సుందరీకరణ, ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక దృష్టి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల మునిసిపాలిటీని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లి ఉత్తమ మునిసిపాలిటీగా నిలబెట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆమె, పట్టణ అభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్యత అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు స్పెషల్ అధికారి రాజకుమారి మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఆదాయ వనరుల పెంపు, పౌర సేవల మెరుగుదల వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి విభాగం సమన్వయంతో పని చేస్తేనే మునిసిపాలిటీ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా, పట్టణ అభివృద్ధి పనులను సమయపాలనతో పూర్తి చేయాలని, పనుల నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీ జిల్లా కేంద్రంగా ఉండటంతో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, అందుబాటులో ఉన్న వనరులతో పాటు కొత్త వనరులను సృష్టిస్తూ మునిసిపాలిటీని ప్రగతి పథంలో నడిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నగర పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశిస్తూ, ప్రతి ఇంటి నుండి 100 శాతం చెత్త సేకరణ జరగాలని సూచించారు. సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసి తడి చెత్త నుండి ఎరువు తయారీ, పొడి చెత్త ద్వారా సంపద సృష్టి చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. పాత డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన చెత్తను బయో మైనింగ్ ద్వారా తొలగించి నగరాన్ని పరిశుభ్రంగా మార్చుతామని చెప్పారు. మునిసిపాలిటీలో విలీనమైన ఆరు గ్రామాల్లో పారిశుధ్యం మరియు తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అలాగే నగర ప్రవేశ ద్వారం నుండి అంతర్గత ప్రాంతాల వరకు సుందరీకరణ పనులు చేపట్టి, విస్తృతంగా పచ్చదనం పెంచుతామని తెలిపారు. ఈ చర్యల ద్వారా నంద్యాలను స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్లో ముందంజలో నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల కోసం మునిసిపల్ ఆదాయ వనరులను పెంపొందించడం అత్యవసరమని, హౌస్ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, బిల్డింగ్ ప్లాన్ చార్జీలు, ఖాళీ స్థలాల పన్నులు తదితరాలను ప్రజలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. బకాయిలపై సమీక్ష నిర్వహించి ఆదాయం పెంచే మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. మంత్రి, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నంద్యాల మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎఎంసి చైర్మన్





**పాణ్యం మార్చ్ 25 పల్లె వెలుగు :**

మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డ్ నందు రూ. 55 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన కార్యాలయ భవన నిర్మాణానికి ఎఎంసి చైర్మన్ అంగజాల గీత కార్యదర్శి రహిమాన్ ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గీతా మాట్లాడుతూ పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరితా రెడ్డి సహకారంతో రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ కమిటీ సభ్యుల సమక్షంలో నూతన కార్యాలయ భవన నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో బుధవారం గోరుకల్లు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఎఎంసి చైర్మన్ గీత ప్రారంభించారు. ఈ శిబిరంలో దాదాపు 80 మంది రైతులు తమ పశువులకు ఉచితంగా వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఉచిత వైద్యంతో పాటు మందులు కూడా అందించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు నంద్యాల రవి కుమార్ షణ్ముఖ రెడ్డి, ప్రభాకర్,సుధాకర్, కాంట్రాక్టర్ రెడ్డయ్య,వర్క్ ఇన్స్పెక్టర్ వలి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కృష్ణ యాదవ్,వ్యవసాయ మార్కెట్ కార్యాలయ సిబ్బంది,పశుసంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను రాష్ట్ర ఈవిఎం నోడల్ ఆఫీసర్ (డిప్యూటీ సిఈఓ) ఎస్.ఆంజనేయులతో కలిసి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి బుధవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల వద్ద ఏర్పాటు చేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి చేపట్టే రక్షణ చర్యలు, భద్రతా ప్రమాణాలు, 24/7 సర్వేలెన్స్ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని వారు సమగ్రంగా సమీక్షించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు. ఈవీఎంల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. భద్రతా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, జిల్లా ఈవిఎం నోడల్ ఆఫీసర్/ఎస్ఆర్బిసి ఎస్డిసి గుణ భూషణ్ రెడ్డి, తాసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డీటీ మనోహర్ కలెక్టర్ వెంట వున్నారు. అలాగే రాజకీయ పార్టీల తరపున ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి సయ్యద్ రియాజ్ భాష, టిడిపి నుంచి శివరామిరెడ్డి, వైయస్సార్సీపి నుంచి సాయిరాం రెడ్డి, బిజెపి నుంచి కె.చంద్రశేఖర్ తదితర పార్టీ ప్రతినిధులు హాజరై పర్యవేక్షణలో పాల్గొన్నారు. డిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ..

# రాష్ట్రంలో వడ్డెర్ల అందరికీ ఇంటి స్థలాలు వచ్చేంతవరకు పోరాడుతాం

**ఏపీ వడ్డెర సంఘం నాయకుడు నంద్యాల జిల్లా చల్లా వెంకటేష్**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలో బుధవారం నాడు ఇంటి స్థలాల కోసం అర్జీలు పెట్టిన ప్రతి వడ్డెర కుటుంబానికి స్థలాలు వచ్చేంతవరకు పోరాటాలు చేస్తామని చల్లా వెంకటేష్ బుధవారం నాడు ఈరోజు ఒక ప్రకటనలో వడ్డెర నాయకులతో సమావేశమై విలేకరుల మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టణాలలో జీవనం కొనసాగిస్తున్న ఇంటింటికి తిరిగి వారిని గుర్తించి వారితో సచివాలయం దగ్గర ఎమ్మార్వో కార్యాలయం దగ్గర కలెక్టర్ ఆలయం దగ్గర ధర్నాలు నిర్వహించి వారితో వ్యక్తిగత అచ్చులు ఇప్పించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం దాటుతున్న కూడా ఇచ్చిన హామీలు ఏమాత్రం నిర్వహించడం లేదని అన్నారు. మూడు సెంట్లు ఇంటి స్థలాలు పట్టణంలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు మృతి వడ్డెర కుటుంబానికి ఇచ్చి పక్కా ఇల్లు వడ్డెర్లకు నిర్మించి ఇస్తామని అధికారం వచ్చాక కాలయాపన చేస్తూ ఇచ్చిన హామీలను నంద్యాల పట్టణంలో పల్లెటూరులో ఉన్న బిడ్డల కుటుంబాలను గమనించి, గుర్తించి అరుయులైన వడ్డెర నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్క ఇల్లు నిర్మించకపోతే రోడ్ల మీదకి రావాల్సిన సమయ ఆసన్నమైనదని, ఎక్కడైతే పేదల వడ్డెర కుటుంబాలను గమనించి ఇల్లు స్థలాలు నిర్మించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆలకుంట్ల మధు, జమ్ములు, శంకర్, సురేష్, వెంకట సురేష్ లక్ష్మి, దేవమ్మ, సుజాత, నవిత, వెంకట లక్ష్మీదేవి, రాణి, రూప వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనులను అడ్డుకున్న రైతులు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 25:**

నంద్యాల జిల్లా నుండి కల్వకుర్తి జాతీయ రహదారి పనులను అడ్డుకున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామ సమీపంలో జరుగుతున్న రహదారి పనులను గురువారం అడ్డుకున్నారు. ఏ కోడూరు గ్రామం పేద రైతులు గత 70 సంవత్సరాల నుండి అనుభవిస్తూ పంటలు పండించుకొని వచ్చిన ఆదాయంతో జీవనం చేస్తున్న పేద రైతుల భూముల్లో ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా నిర్మాణ పనులు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రోడ్డు పనులను సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకుడు రత్నమయ్య, వ్యవసాయ కార్మికసంఘం నాయకుడు డేవిడ్, సిఐటియు మండల కార్యదర్శి రాజులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి పేదలు అనుభవిస్తున్న భూములలో ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా నిర్మాణ పనులు చేపట్టడంలో గతంలో అనేక సార్లు జిల్లా కలెక్టర్ మండల అధికారుల దృష్టికి నేషనల్ హైవే అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం తప్ప రైతుల గోడు వినియోపరిస్థితి లేదని తాత ముత్తాతల కాలం నుండి అనుభవంలో ఉన్న భూములకు పైసా చెల్లించకుండా ఎలాంటి నష్టపరిహారం ఇవ్వక పోవడాన్ని బట్టి చూస్తే, రైతుల నోటికాడి కూడు తీయడమే అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మండల అధికారులు రైతుల సమస్యను పరిష్కరించి నష్టపరిహారం చెల్లించి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కుళాయి స్వామి, కెవిపిఎస్ నాయకులు చంద్రబాబు, కౌలు రైతుల సంఘం నాయకుడు నరసింహులు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం అమలు చేసి పేద రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రోడ్డు పనులు అడ్డుకుంటామని పేర్కొన్నారు. నిర్మాణపు పనులు అడ్డుకోవడంతో నేషనల్ హైవే అధికారి పిఆర్ఓ శ్రీనివాసులు రైతులు ప్రజాసంఘాల నాయకులతో చర్చించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పేద రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కార్యక్రమాన్ని విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లింగన్న, వెంకటేశ్వర్లు, ఓబుళపతి భూములు కోల్పోయిన రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



దివ్యాంగుల శక్తి పథకంలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా ఆర్టీసీ మేడం అధికారులు చర్యలు తీసుకోవాలని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి అన్నారు . గతంలో ఆర్టీసీ వారు కేటాయించిన బస్సు పాసుల తోనే ఉచిత ప్రయాణం కల్పించాలని, ఆర్ పి డబ్ల్యు డి 2016 దివ్యాంగుల హక్కుల చట్టంలో పొందపరచిన విధముగా దివ్యాంగులకు కేటాయించిన సీట్లలోని దివ్యాంగులకు అవకాశం కల్పించాలని కోరారు . దివ్యాంగుల రిజర్వేషన్ 4% ప్రకారం దివ్యాంగులకు సీట్లు సంఖ్య పెంచాలని,ఆర్టీసీ బస్టాండ్ లో దివ్యాంగుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, బస్సు పాసుల కౌంటర్ దగ్గరికి వెళ్ళుటకు దారి లేక దివ్యాంగులు ఇబ్బందుల్లో పడుతున్నారని తదితర సమస్యల పైన స్పందించి న్యాయం చేయాలని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నంద్యాల జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని రజియా సుల్తానా హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, డిజేబుల్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి జహీరుద్దీన్, సభ్యులు మనన్, ఖలీల్, వెంకటనారాయణ వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు జజ్జరి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.?

# ఆదోని జిల్లా సాధించేవరకు దీక్షలు ఆగవు

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితమైన హామీ ఇచ్చేంత వరకు రిలే నిరాహార దీక్షలు ఆగవు.**

**ఆదోని (పల్లె వెలుగు):**



ఆదోని జిల్లా సాధన జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న 130 రోజుల రిలే నిరాహార దీక్షలో కూర్చున్నవారు సుభాష్ చంద్రబోస్, రామాంజనేయులు, కుమార్, రామకృష్ణ, జిల్లా సాధన జేఏసీ నాయకులు వై పి నాగరాజు, గుమ్మల బాలస్వామి, బీఎస్పీ రామలింగయ్య, దీక్షను ప్రారంభించి వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా కోరుతూ గత 130 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు జరుగుతూ ఉంటే పాలక ప్రతిపక్షా నాయకులు స్పందించి మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటుగా భావిస్తున్నాం దేశ ప్రధానమంత్రి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ఖచ్చితమైన హామీ వచ్చేంతవరకు ఈ దీక్ష కొనసాగుతూనే ఉంటుందని ఆదోని జిల్లా సాధన జేఏసీ కమిటీ స్పష్టం చేసింది దీక్ష శిబిరాన్ని ముగించుకొని రోజు ఒక ప్రాంతంలో ఆదోని జిల్లా ఆవశ్యకతను ప్రజకు కరపత్రాల ద్వారా మరియు ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నాంమని వారన్నారు మరియు గతంలో ఆదోని జిల్లా సాధన జేఏసీలో పనిచేసి జేఏసిని వదలి వెళ్లిపోయిన వారు మరి ఒక నూతన ఆదోని జిల్లా సాధన అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకొని మధిర గ్రామంలో అవగాహన సదస్సు మరియు ఆదోని టౌన్ కుమ్మరి వీధిలో జిల్లా అవగాహన మీటింగ్ ఏర్పాటు చేసినందుకు ఆదోని జిల్లా సాధన జేఏసీ కమిటీ వారు రిలే నిరాహార దీక్ష వేదికగా మరియు ఆదోని ప్రజల తరపున వారికి అభినందనలు తెలియజేశారు అందులో భాగంగానే నూతనంగా ఏర్పడిన ఆదోని జిల్లా సాధన అభివృద్ధి కమిటీ వారికి ఆదోని జిల్లా సాధన కమిటీ జేఏసీ నాయకులు తెలియజేస్తున్నది ఏమనగా నెలకి ఒక ప్రోగ్రాం చేయకుండా రోజు ఒక గ్రామ వార్డు లో పోయి ఆదోని జిల్లా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుచున్నాము ఎందుకంటే అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి సమయం తక్కువ ఉన్నదని అందరం గుర్తించుకోవాలి ఇకపోతే ఆదోని జిల్లా సాధన కోసం ప్రతి ఒక్కరూ తమవంతుగా ఆదోని జిల్లా సాధనలో భాగస్వాములై ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని రిలే నిరాహార దీక్ష వేదికగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో, ఏఐఎఫ్టియు నాయకులు గంగన్న, జేఏసీ నాయకులు దాసరి గోవిందు, దాసరి నరేష్, జై భీమ్ సాయిరాం, దాసరి రామచంద్ర, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థుల ప్రభంజ

**(పల్లె వెలుగు):**

తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. పాఠశాల నుండి 15మంది విద్యార్థిని విద్యార్థులు ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్షలకు హాజరు కాగా రాష్ట్ర ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రిజల్ట్స్ మంగళవారం సాయంత్రం ప్రకటించడంతో శ్రీ విద్య పాఠశాల నుండి మొదటి విడత జాబితాలో 14మంది విద్యార్థిని విద్యార్థులు 5వ తరగతి ప్రవేశ కు అర్హత సాధించారు. కాగా పాఠశాల నుండి 15మంది విద్యార్థిని విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొని పరీక్ష వ్రాయగా 14మంది విద్యార్థులు ర్యాంకు సాధించడం కోసం కృషి చేసిన ఉపాధ్యాయులు దుర్గ. సునీత. అనురాధ. షీలా. విలాస్. జ్యోతిరాజ్ ప్రధాన్ లు పాఠశాల యాజమాన్యం,ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా కరస్పాండెంట్ లు నిటలాక్షప్ప. సుమన్, లు అభినందించారు. ప్రతి ఏటా తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష లలో ఇలాంటి ఫలితాలు పునరావృతం కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు...

# మార్చి 29వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**15 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో**

**పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో**

**రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29 వ తేదీ ,ఆదివారం ఉదయం 9 గంటల కు పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని జింకాస్ డ్రాయింగ్ హాల్ నందు నంద్యాల జిల్లా స్థాయి 15 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు జూన్ నెలలో గుడివాడలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు.చెస్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ శైలేంద్ర కుమార్, ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, పర్యవేక్షకులు వెంకట్రావు, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

# ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు.**



**ఆదోని (పల్లె వెలుగు):**

కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి బుధవారం ఉదయం ఆదోని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అకస్మాత్తుగా సందర్శించారు. ముందస్తు సమాచారం లేకుండా ఆసుపత్రికి చేరుకున్న కలెక్టర్, అక్కడ అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్యం మరియు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.వైద్యుల హాజరు పరిశీలన బయోమెట్రిక్ హాజరును పరిశీలించి, విధులకు గైర్హాజరైన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సమయపాలన పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రోగులతో ముఖాముఖి జనరల్ వార్డులు, ప్రసూతి వార్డులను సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. మందులు బయట కొనుగోలు చేయమని చెబుతున్నారా భోజనం సక్రమంగా అందుతుందా అని ఆరా తీశారు.పారిశుధ్య నిర్వహణ ఆసుపత్రి ప్రాంగణం, మరుగుదొడ్ల నిర్వహణపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు ఇన్‌ఫెక్షన్లు సోకకుండా వార్డులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. మందుల నిల్వ స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి, అవసరమైన అన్ని రకాల మందులను తెప్పించుకోవాలని ఆదేశించారు.

# పెట్రోల్ బంక్ పనుల పురోగతిని పరిశీలించిన అదనపు ఎస్పీ ఎస్. మహేందర్



**(పల్లె వెలుగు):**

మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐ ఓ సి) కు సంబంధించిన పెట్రోల్ బంక్ పనుల పురోగతిని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరిశీలించారు. బుధవారం ఆవుసులపల్లి గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను తెలుసుకుని, అవసరమైన మౌలిక సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఇంధన సౌకర్యం అందుబాటులోకి రావడం ద్వారా స్థానికులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.అదనపు ఎస్పీ వెంట ఏఆర్ డియస్పి రంగా నాయక్, ఆర్ఎసై మహిపాల్ సిబ్బంది ఉన్నారు.

# గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా పంపిణీ చేయాలి

**గ్యాస్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలి సిపిఎం పార్టీ ఆదోని.**



**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోనిలో కృత్రిమ కొరత సృష్టించి, గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న గ్యాస్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తిప్పన్న, వీరారెడ్డి,పట్టణ నాయకులు వీరేష్ ప్రజలు ఎదుర్కొంటున్న గ్యాస్ కష్టాలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వీరు మాట్లాడుతూ గృహ వినియోగదారులు గ్యాస్ బుక్ చేసుకుని సుమారు 15 రోజుల నుండి 20 రోజులు అవుతున్నప్పటికీ ప్రజలకు గ్యాస్ సరఫరా చేయడం లేదని వారు తెలిపారు. దీంతో సింగల్ సిలిండర్ ఉన్న పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు గుర్తు చేశారు. వంట చెరుకు బయట దొరకడం లేదని వారు తెలిపారు. దీంతో గృహ వినియోగదారుల ఇండ్లలో ప్రజలు పస్తులుండే పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటికే డొమెస్టిక్ సిలిండర్ల కొరత తీవ్రంగా ఉండటంతో కొన్ని హోటల్లో, రెస్టారెంట్లు మూతపడే పరిస్థితి ఉంది. దీని ఆసరాగా చేసుకొని కొన్ని గ్యాస్ ఏజెన్సీ వారు కృత్రిమ కురద సృష్టించి, సిలిండర్లను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని వారు అన్నారు. గ్యాస్ కొరతతో పట్టణంలో కొన్ని చిన్న చిన్న హోటల్ యజమాన్యం నానా అవస్థలు పడుతున్నారని వారు తెలిపారు. కావున గ్రామీణ పట్టణ ప్రాంతాలలో గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేయగలమని వారు తెలిపారు.

# రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయం







**బసాపురం గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాలు అనే కార్యక్రమం.**





**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు మండల పరిధిలోని బసాపురం గ్రామంలో ఆదోని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు.మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈరోజు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బిటి నాయుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు బసాపురం గ్రామంలో నిర్వహించిన 6వ విడత అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రైతన్నల ఖాతాల్లో జమవుతున్న పెట్టుబడి సహాయ నిధుల వివరాలను ప్రజలకు తెలియజేశారు.అలాగే ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహం, ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తున్న వ్యవసాయ పరికరాలు, వడ్డీ లేని రుణాలు మరియు ఆధునిక సాంకేతికతతో సాగు చేసి రైతులు లాభసాటి వ్యవసాయం వైపు ముందుకు సాగాలని అవగాహన కల్పించారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి రైతు కుటుంబానికి పథకాల ప్రయోజనాలు చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎల్ ఎల్ సి వాటర్ చైర్మన్ రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, నీలకంఠప్ప, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, సత్తన్న, రంగన్న, అయ్యన్న, వీరారెడ్డి, సుధాకర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన మున్సిపల్ అధికారులు





**స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు.**

**మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.**

**ఆదోని (పల్లె వెలుగు):**

రెండు సంవత్సరాల తరువాత సమస్యకు పరిష్కారం, మున్సిపల్ అధికారులకు మరియు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ. గత రెండు సంవత్సరాలుగా పాత అమరావతి నగర్ కాలనీలో నూతనంగా వేసిన సిసిరోడ్డు అడుగుభాగంలో పైపులైను లీకేజీ అవుతుండడంవల్ల పాత అమరావతి నగర్ కాలనీలో చాలా కుటుంబాలకు నీరు లేక పక్క వీధులలో నీరు తెచ్చుకుని కాలం గడిపేవారని లలితమ్మ తెలిపారు.ఈ సమస్యను నేను ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే అమరావతి నగర్ కాలనీలో పైపులైన్ మరమ్మతులు చేయించాలని మున్సిపల్ కమిషనర్ గారిని ఆదేశించారు.వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు ఈరోజు సిసిరోడ్డును పగులగొట్టి మరమ్మతులు మొదలు పెట్టారని లలితమ్మ తెలిపారు.పాత అమరావతి నగర్ కాలనీ ప్రజల నీటి కష్టాలు తీర్చడానికి సంహరించిన ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి మరియు మున్సిపల్ కమిషనర్, నీటి సరఫరా అధికారులు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని లలితమ్మ మీడియాతో సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశురాం, మున్సిపల్ నీటి సరఫరా అధికారులు ఈరన్న,వీరేష్ పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ వ్యసనం.. వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ



కేసు ఛేదించిన కర్నూలు త్రీ టౌన్ పోలీసులు: నిందితుడి అరెస్ట్, రూ. 2 లక్షల విలువైన బంగారం స్వాధీనం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

వ్యాపారంలో నష్టం.. దానికి తోడు క్రికెట్ బెట్టింగ్ వ్యసనం ఒక యువకుడిని దొంగగా మార్చింది. అప్పులు తీర్చేందుకు అడ్డదారి తొక్కి, పట్టపగలే వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెల తాడు తెంచుకుపోయిన కిరాతకుడిని కర్నూలు మూడవ పట్టణ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఘటన వివరాల్లోకి వెళ్తే..కర్నూలు బి-క్యాంప్‌లోని ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సిరిగిరి శ్యామలమ్మ (62) ఈ నెల 10వ తేదీన ఉదయం 11:30 గంటల సమయంలో తన ఇంటి ముందు మనవరాలితో ఆడుకుంటోంది. అదే సమయంలో మోటార్ సైకిల్‌పై వచ్చిన ఒక గుర్తు తెలియని వ్యక్తి, ఆమె కళ్ళు కప్పి మెడలోని బంగారు పుస్తెల తాడును తెంచుకుని మెరుపు వేగంతో పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఏపీ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టివి టవర్ వద్ద పట్టుబడ్డ నిందితుడు నిందితుడి కోసం గాలిస్తుండగా, ఇన్స్పెక్టర్ పి. శేషయ్యకు అందిన నమ్మదగిన సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. బుధవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలోని టీవీ టవర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న చాకలి ప్రవీణ్ (24) అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తనే దొంగతనం చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. బెట్టింగ్ రొంపిలో మునిగి..తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ప్రవీణ్, ప్రస్తుతం కర్నూలు బాలాజీ నగర్‌లో నివసిస్తున్నాడు. తన స్నేహితుడు మధుసూదన్ రెడ్డితో కలిసి హోటల్ వ్యాపారం ప్రారంభించి నష్టపోయాడు. ఆ అప్పులు తీర్చడానికి క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి మరింత ఊబిలో కూరుకుపోయాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితోనే ఈ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న సొత్తు:బంగారం: 30 గ్రాముల బంగారు పుస్తెల చైన్. వాహనం: దొంగతనానికి ఉపయోగించిన ఎరుపు రంగు స్టార్ సిటీ మోటార్ సైకిల్. పోలీసులకు అభినందనలు కేసును అత్యంత వేగంగా ఛేదించిన ఏపీ శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి, బాల నరసింహులు, హెడ్ కానిస్టేబుళ్లు చెంచన్న, సుంకన్న, కానిస్టేబుళ్లు సంతోష్, తిరుమలేష్ మరియు సి.సి.ఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ మరియు కర్నూలు డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ పి. శేషయ్య తెలిపారు.

# బస్సుల్లో డ్రగ్స్ రవాణాపై నిఘా ఉంచండి: సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ పిలుపు











ఏపీఆర్టీసీ సిబ్బందికి మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన సదస్సు.. అనుమానాస్పద పార్సెల్స్ పట్ల అప్రమత్తత అవసరం -ఈగల్ టీమ్ ఎస్సై సృజన్ కుమార్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేయడంలో ఆర్టీసీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం కర్నూలులోని ఏపీఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో సెట్కూరు యువజన సర్వీసుల శాఖ మరియు ఈగల్ టీమ్ సంయుక్త ఆధ్వర్యంలో "బస్సుల ద్వారా మాదకద్రవ్యాల సరఫరా - నిఘా" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. వేణుగోపాల్ మాట్లాడుతూ, స్మగ్లర్లు ప్రస్తుతం వినూత్న పద్ధతుల్లో డ్రగ్స్ రవాణా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ ప్రయాణికుల ముసుగులో బట్టలు, పుస్తకాలు మరియు ఇతర నిత్యావసర వస్తువుల పార్సెల్స్‌లో మాదకద్రవ్యాలను దాచి నగరాల మధ్య సరఫరా చేస్తున్నారని వివరించారు. బస్సు డ్రైవర్లు, కండక్టర్లు తమ విధి నిర్వహణలో భాగంగా అపరిచిత వ్యక్తులు ఇచ్చే పార్సెల్స్ పట్ల, అనుమానాస్పద ప్రయాణికుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తుకు దూరంగా.. చైతన్యానికి దగ్గరగా..డ్రైవర్లు ధూమపానం, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, చిన్నపాటి సిగరెట్ అలవాటే చివరకు ప్రాణాంతక మత్తు పదార్థాల వైపు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. బస్సుల్లో ప్రయాణించే యువతకు, విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. డ్రగ్స్ రవాణా చేస్తే 30 ఏళ్ల జైలు శిక్ష! ఈగల్ టీమ్ సబ్-ఇన్స్పెక్టర్ సృజన్ కుమార్ మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతంలో బస్సుల ద్వారా గంజాయి సరఫరా అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల రవాణాకు సహకరిస్తే కఠిన చట్టాల ప్రకారం 30 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. డ్రగ్స్ రవాణాలో వాహనం పట్టుబడితే సదరు బస్సును సీజ్ చేసి లోతైన విచారణ జరుపుతామని హెచ్చరించారు. ఏదైనా అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. కుటుంబాలు నాశనం కాకూడదు ఆర్టీసీ ట్రైనింగ్ కాలేజీ సూపర్‌వైజర్ శ్రీ రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల వ్యక్తులే కాకుండా మొత్తం కుటుంబాలు చితికిపోతున్నాయని, దేశ భవిష్యత్తు అంధకారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ శిక్షణార్థులు, సెట్కూరు సిబ్బంది మరియు ఈగల్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ లో స్టార్టప్ ప్రణాళిక లీగల్ ఎథికల్ దశలు" పై అవగాహన సదస్సు








**నంద్యాల ప్రతినిధి. మార్చి 25 (పల్లె వెలుగు ):**

శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ లో ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మరియు ఎన్ఎక్స్ట్ రీసెర్చ్ డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో "స్టార్టప్ ప్రణాళిక మరియు లీగల్ ఎథికల్ దశలు" అనే అంశంపై అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ పి. బిందు స్వేత, డీన్ , స్టార్టప్ ప్రణాళికపై విస్తృతంగా వివరణ ఇచ్చారు. ఆమె తన ప్రసంగంలో విద్యార్థులు ఇండస్ట్రీ అవసరాలకు సిద్ధంగా ఉండాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అలాగే, ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా ఒక బలమైన ప్రొఫైల్‌ను నిర్మించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా మారి, సస్టైనబుల్ గోల్స్‌ను సాధించడంలో మరియు నైతిక విలువలతో బలమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా, స్టార్టప్ ప్రారంభంలో లీగల్ విధానాలు మరియు నిబంధనలను తెలుసుకోవడం కూడా ఎంతో అవసరమని ఆమె వివరించారు. ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌ను విస్తరించుకోవడం ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలతో కలసి పనిచేయడం ద్వారా స్టార్టప్ విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కెరీర్ మార్గదర్శకత్వాన్ని అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మార్గదర్శకత్వంలో జరిగింది. విద్యార్థుల్లో నవీన ఆలోచనలు మరియు వ్యాపార స్ఫూర్తిని పెంపొందించడంలో ఆయన ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తున్నారు. అదేవిధంగా, విద్యార్థులు పరిశోధన మరియు అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రత్యేకంగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి డా. జి. సౌమ్య, డీన్ కన్వీనర్‌గా వ్యవహరించారు. ఆమె తన ప్రసంగంలో పరిశోధన, ఆవిష్కరణలు మరియు స్టార్టప్ సంస్కృతి ప్రాముఖ్యతను వివరించారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పావని, ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు స్టార్టప్ ప్రారంభానికి సంబంధించిన కీలక అంశాలను స్పష్టంగా అవగాహన చేసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఓ మనిషి .....

## నీ గుణమే నీ అసలైన కీర్తి- నీ నీతియే నీ నిజమైన ఆస్తి



**పల్లె వెలుగు:**

మనిషి కీర్తి కొరకు ఆరాటపడుతాడు. అవార్డుల రివార్డుల
కొరకు ప్రయత్నిస్తాడు. అవార్డుల రేసులో
ఇతరులతో పోటీ.. పడతాడు ఓ మనిషి అవార్డుల కొరకు
నీ సహజ గుణాన్ని వ్యక్తిత్వాన్ని మార్చుకోకు
ఇతరుల మెప్పుకోసం నీ మేలిమి గుణాన్ని
వదులుకోకు చప్పట్ల చప్పుడు కోసం నీ సహజ వైఖరిని
మార్చుకోకు అవార్డులు రివార్డులు ప్రోత్సహమే కాని
అదే నీజీవిత గమ్యం కారాదు. జనం మెప్పుకోసం
బతుకద్దు. నీమనసుకు నచ్చినట్లు నీబుద్ధి మెచ్చినట్లు జీవించడమే ముద్దు
నీ మనసే నీ భావి జీవితానికి దిక్సూచి
బిరుదులకు పొంగిపోక విమర్శలకు కుంగిపోక
అవార్డుల హైరానా వలయంలో చిక్కుకొని
నీలో నిగూఢమైన ప్రతిభ సామర్థ్యాలను
కీర్తి కండూతితో కప్పి వేయకు నీలోని ప్రతిభ సామర్థ్యాలతో
ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందు కెయ్యాలి
నైపుణ్యాభివృద్ధిలో సారథిగా ఎదుగాలి సుస్థిరాభివృద్ధితో జాతి సంపద
సౌభాగ్యం పెంచాలి ఎవ్వరు మెచ్చక పోయిన
పువ్వు తన సహజ గంధాన్ని మార్చుకోదు
పూసిన పువ్వులన్నీ పూజకు వెళుతాయన్న గ్యారంటిలేదు
మనిషి ఏ అవసరానికి వాడుకున్న పువ్వు ప్రకృతి
సిద్ధంగా వచ్చిన వాసనను వదులుకోదు
ఎవరి కొరకో సముద్రం తన గాంభీర్యతను వీడదు
చెట్టును కొట్టిన నీడనివ్వక మానదు ప్రతిఫలాన్ని ఆశించక
జనహితమే పరమావధిగా చెట్టు తన ప్రకృతి ధర్మాన్ని
పాటిస్తుంది మేఘం గర్జించక మానదు
నీ గుణమే నీ అసలైన కీర్తి నీ నీతియే నీకు అసలైన ఆస్తి
అవార్డులు వస్తుంటాయి. పోతుంటాయి
ఆకాశంలో మబ్బులు వస్తుంటాయి పోతుంటాయి
ఆకాశం మాత్రం శాశ్వతం సమాజంలో నీవు చేసే సేవ
నీవ్యక్తిత్వం రచనలు స్పూర్తి దాయక సేవలు చరిత్రలో
నిరంతరం నిలిచిపోతాయి అవార్డుల రివార్డుల కొరకు
ఆత్మగౌరవాన్ని వదులుకోకు అడ్డదారులతో
అందలమెక్కబోకు బిరుదుల బరువుల్లోపడి
నీవ్యక్తిత్వాన్ని కోల్పోకు నీవ్యక్తిత్వమే నీగుర్తింపు
నీలోని మానవీయతే నీ ఉనికి
నీలోని నిరాడంబరతే నీ బలం నీ బలగం
గెలుపు అంటే మెడలో మెరిసే పతాకం కాదు
గుండెల్లో మెరిసే నిజాయితీ నిజాయితీయే నీజీవన
విధానం కావాలి పరోపకారం ప్రగతిశీలత
నీ కార్యాచరణ కావాలి నీ మంచి పనులు సత్ప్రవర్తన
నిబద్ధత నిస్వార్థం పట్టుదల సంకల్పం త్యాగశీలత సౌహార్థత
సమన్వయత సంఘీభావం చైతన్యం
నిన్ను చరిత్రలో ప్రభావశీల స్థానంలో నిలుపుతాయి
నీ నీతి నిజాయితీ నిస్వార్థ జీవన శైలితో సమాజానికి
దారి దీపమై నిలవాలి.ఉత్తమ సమాజ నిర్మాణానికి
స్పూర్తి కేంద్రమై వికసిత భారత నిర్మాణానికి
అగ్రేసరుడిగా అడుగు ముందుకు వేయాలి
జాతి సర్వోన్నతికై ఉద్యుక్తులం కావాలి

నేదునూరి కనకయ్య
అద్యక్షులుతెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం కరీంనగర్

# కొచ్చెరువులో ఉల్లి రైతుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





పల్లె వెలుగు -డోన్

డోన్ మండలంలోని కొచ్చెరువు గ్రామంలో ఉల్లి సాగు చేస్తున్న రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి బుధవారం ప్రత్యేకంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా పొలాల్లోకి వెళ్లి రైతులతో ముఖాముఖీగా మాట్లాడారు.పంట సాగు ఏ దశలో ఉంది? ఎకరాకు అవుతున్న పెట్టుబడి ఎంత? ప్రస్తుతం మార్కెట్‌లో ధరలు ఎలా ఉన్నాయి? అనే అంశాలపై ఎమ్మెల్యే రైతులతో చర్చించారు. ముఖ్యంగా నిల్వ సదుపాయాల కొరత వల్ల పంటను తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పెరిగిన ఎరువులు, కూలీల ఖర్చులు మార్కెట్‌లో ధరల అస్థిరత, మద్దతు ధర లేకపోవడం. పంటను నిల్వ చేసుకునే గోదాముల సదుపాయం లేకపోవడం.రైతుల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఉల్లి రైతులు పడుతున్న ఇబ్బందులను సమగ్రంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రైతులకు సరైన మద్దతు ధర, మార్కెట్ నిలకడ ఉండేలా చూడటంతో పాటు, రవాణా సౌకర్యాలు మరియు సబ్సిడీల లభ్యతపై సంబంధిత అధికారులతో చర్చిస్తాను“ అని ఆయన హామీ ఇచ్చారు. రైతులు సూచించిన పలు అంశాలను సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ,శ్రీనివాసులు స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్యాపిలిలో చలివేంద్రం ప్రారంభం





పల్లె వెలుగు -ప్యాపిలి

ఎండలు మండిపోతున్న వేళ బాటసారుల, ప్రజల సౌకర్యార్థం ప్యాపిలి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాసులు ఘనంగా ప్రారంభించారు. ప్యాపిలి మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఎంపీడీవో తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ పరిధిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాగునీటి సదుపాయం కల్పించడం సంతోషదాయకమని అన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారి గుండా వెళ్లే ప్రయాణికులకు, కూలీలకు ఈ చలివేంద్రం ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి శివకుమార్ గౌడ్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి సంరక్షణ, ప్రమాదాలపై అవగాహన





బండి ఆత్మకూరు పల్లె వెలుగు 25 :

వన్యప్రాణుల సంరక్షణ, అగ్ని ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారపురెడ్డి గుంట చెంచుగూడెంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. నంద్యాల ప్రాజెక్టు టైగర్ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా ఆదేశాల మేరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ ప్రోగ్రాం, ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా హైటోక్సు సభ్యులు శ్రీధర్ మాట్లాడుతూ అటవీ సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు వన్యప్రాణుల పరిరక్షణ కోసం కృషి చేయాలని, వాటిని కాపాడే బాధ్యత వారే వహించాలని కోరారు. నాణ్యమైన పశుగ్రాసం కోసం అడవికి నిప్పు పెట్టరాదని, దానివల్ల అమూల్యమైన వృక్ష సంపద తోపాటు అనేక వన్యప్రాణులన్నిటికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. బండి ఆత్మకూరు పశువైద్యాధికారి అనూష మాట్లాడుతూ కుక్కలతో వచ్చే రేబిస్, ఆంత్రాక్స్, టీబీ, బ్రుసెల్లోసిస్, వంటి వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పశువులలో వచ్చే వివిధ వ్యాధులను గురించి వాటి ప్రాముఖ్యత గురించి పశు వైద్యాధికారి అనూష కులాంకశంగా వివరించారు. రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా మాట్లాడుతూ అడవుల సంరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని, అటవీ సంపదను వన్యప్రాణులను కాపాడుటం అందరి కర్తవ్యం గా భావించాలని అన్నారు. అడవిని కాపాడే బాధ్యత అటవీ అధికారుల కంటే చెంచులకే బాధ్యత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా వన్యప్రాణులను వేటాడిన ఉచ్చులు పెట్టిన అట్టి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. వన్యప్రాణుల మృగాల దాడిలో ఎవరైనా గాయపడిన పశు నష్టం సంభవించిన అటవీశాఖ తరపున నష్టపరిహారం చెల్లిస్తామని రేంజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సునీల్, వెటర్నరీ సిబ్బంది, అటవీశాఖ కు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు కాసిం నాయక్, నాగరాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రాజేష్,పక్రుద్దీన్, హైమావతి,ప్రసన్న, ప్రొటెక్షన్ వాచర్లు,ఫైర్ వాచర్లు,వి ఎస్ ఎస్ చైర్ పర్సన్ లు పాల్గొన్నారు. అనంతరం గిరిజన కుటుంబాలకు భోజన వసతులను ఏర్పాటు చేశారు.

# రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





పల్లె వెలుగు -డోన్

రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోందని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డోన్ మండలంలోని కొచ్చెరువు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన “రైతన్న మీకోసం“ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అందుతున్న పథకాలు, భవిష్యత్తు ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఆర్థిక సాయం ద్వారా రైతులకు పెట్టుబడి కష్టాలు తీరుతాయని, ప్రతి రైతు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాగు ఖర్చులు తగ్గించి, దిగుబడి పెంచేలా రూపొందించిన పంచసూత్రాల ప్రాధాన్యతను ఆయన రైతులకు వివరించారు. నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం రాయితీపై అందిస్తోందని, సకాలంలో వీటిని పొంది సాగును ప్రారంభించాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల లభ్యతలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పంపిణీ విధానాన్ని మరింత పారదర్శకం చేశామని తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని, ప్రభుత్వం అందించే ప్రతి పైసా నేరుగా రైతు ఖాతాల్లోకి చేరుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి సలహాలు అందించాలని ఆదేశించారు. “రైతు రాజు కావాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమన్నారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, శ్రీనివాసులు, ఏడిఏ సునీత, హెచ్ ఓ కళ్యాణి, ఎంఏఓ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొచ్చెరువులో అక్రమ గ్యాస్ స్టాక్ పాయింట్ సీజ్- ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

పల్లె వెలుగు -డోన్





మండల పరిధిలోని కొచ్చెరువు గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న అక్రమ గ్యాస్ గోదాంపై అధికారులు మెరుపు దాడులు నిర్వహించి, దానిని సీజ్ చేశారు. ఈ వ్యవహారంలో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తీసుకున్న తక్షణ నిర్ణయం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొచ్చెరువు గ్రామంలో కొంతకాలంగా హెచ్ పి, భారత్ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ ఉంచి, అధిక ధరలకు బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయి. ఈ అక్రమ స్టాక్ పాయింట్ వల్ల సామాన్య వినియోగదారులకు గ్యాస్ అందక ఇబ్బందులు పడటమే కాకుండా, జనవాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా సిలిండర్లను నిల్వ ఉంచడం ప్రమాదకరమని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, తక్షణమే తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల భద్రతతో ఆడుకుంటూ, నిత్యావసర వస్తువులను అక్రమంగా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు కొచ్చెరువులోని గోదాంపై అకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ భారీ ఎత్తున గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్నట్లు గుర్తించి, సరైన పత్రాలు లేకపోవడంతో ఆ స్టాక్ పాయింట్‌ను వెంటనే సీజ్ చేశారు. ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించే ప్రసక్తే లేదు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడి సామాన్యులను ఇబ్బంది పెడితే ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదన్నారు. ప్రజల సమస్యలపై ఇంత వేగంగా స్పందించి, అక్రమాలకు అడ్డుకట్ట వేసిన ఎమ్మెల్యేకు కొచ్చెరువు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కానాల గ్రామ పంచాయితీ పరిధిలోని హైస్కూల్ కొట్టాల గ్రామంలో ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల మండలం కానాల గ్రామ పంచాయతీ పరిధిలోని హైస్కూల్ కొట్టాల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయం భక్తుల కోలాహలంతో నిండిపోయింది. ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామ ప్రజలు, ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం శిల్పా రవి ఆలయంలోని ఆంజనేయ స్వామి వారికి మరియు నూతనంగా ప్రతిష్ఠించిన ధ్వజస్తంభానికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణం కోరుతూ నిర్వహించిన ఈ హోమాల్లో ఆయన పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయశేఖర్ రెడ్డి, జగదీశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రంగారావుతో పాటు పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. భక్తుల రాకతో కానాల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## నంద్యాలలో జాబ్ మేళా ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల స్థానిక ఎన్టీఆర్ షాది ఖానా నందు ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.. గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని ఫయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 13 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 900 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు . ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా నైపుణ్యాభివృద్ధి ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి, 6 వ వార్డు టిడిపి ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభం



**- ఖమ్మంలో 100 రోజుల ప్రత్యేక స్క్రీనింగ్**

**- జిల్లా వ్యాప్తంగా హైరిస్క్ గ్రామాల్లో విస్తృత కార్యక్రమం**

**- రోగులకు న్యూట్రీషన్ కిట్ల పంపిణీ**

**- టీబీ రహిత ఖమ్మం లక్ష్యంగా అధికారులకు కలెక్టర్ పిలుపు**

**పల్లె వెలుగు**

ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని బాలాజీ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో "టీబీ ముక్త భారత్ అభియాన్"లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించే 100 రోజుల ప్రత్యేక టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ అసోసియేషన్ అందించిన న్యూట్రీషన్ కిట్లను మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి కలెక్టర్ టిబి రోగులకు పంపిణీ చేశారు. టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం ఎంతో ముఖ్యమని, చికిత్సతో పాటు సరైన ఆహారం అందితే త్వరగా కోలుకునే అవకాశం ఉందని తెలిపారు. రోగులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో హైరిస్క్‌గా గుర్తించిన 94 గ్రామాల్లో 100 రోజులపాటు నిరంతరంగా టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం చేపడతామని కలెక్టర్ వెల్లడించారు. అనుమానితులను గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించి వెంటనే చికిత్స ప్రారంభిస్తామని చెప్పారు. స్క్రీనింగ్ ప్రక్రియ మరింత సమర్థవంతంగా జరిగేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖతో పాటు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. పోలియో నిర్మూలన తరహాలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన పెంచి టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించే దిశగా సమన్వయంతో పని చేయాలని అన్నారు. టీబీ నియంత్రణలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన వైద్యారోగ్య శాఖ సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాను టీబీ రహితంగా మార్చడం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, చికిత్స తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.పరిస్థితిపై తెలంగాణ పౌరసరఫరాల శాఖ స్పందిస్తూ రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ లేదా వంట గ్యాస్‌కు కొరత లేదని స్పష్టం చేసింది. కొన్ని తప్పుడు వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై ఒక్కసారిగా ఇంధనం నింపుకోవడానికి బంకులపైకి రావడంతో కృత్రిమ కొరత ఏర్పడిందని వివరించింది. పోలియో నిర్మూలన తరహాలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన పెంచి టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించే దిశగా సమన్వయంతో పని చేయాలని అన్నారు. టీబీ నియంత్రణలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన వైద్యారోగ్య శాఖ సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాను టీబీ రహితంగా మార్చడం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, చికిత్స తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.పరిస్థితిపై తెలంగాణ పౌరసరఫరాల శాఖ స్పందిస్తూ రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ లేదా వంట గ్యాస్‌కు కొరత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ముందస్తు చెల్లింపుల విధానంలో చేసిన మార్పుల వల్ల కొందరు డీలర్లకు తాత్కాలిక ఇబ్బందులు ఎదురైన మాట నిజమేనని, అయితే సరఫరాపై ప్రభావం లేదని పేర్కొంది. ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేయడం లేదా బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రజలు వదంతులను నమ్మవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తోందని తెలిపారు.

## రైతులకు వరం: 50% రాయితీపై పశుదాణా పంపిణీ

**పల్లెవెలుగు -ప్యాపిలి**

మండలంలోని పాడి సంపద పెంపొందించడమే లక్ష్యంగా 50 శాతం భారీ రాయితీపై పశుదాణాను సరఫరా చేస్తున్నట్లు ప్యాపిలి పశువైద్యశాల సహాయ సంచాలకులు (ఏడీ) డాక్టర్ ఎస్. విక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వారు మాట్లాడుతూ డి.హుసేనా పురం, రాచర్ల, జలదుర్గం, మరియు చిన్నపుదిల్లా పశువైద్యశాలల్లో దాణా నిల్వలు అందుబాటులో ఉన్నాయని,50 కేజీల బరువు గల పశుదాణా కిట్టు అసలు ధర రూ. 1,110/– కాగా, ప్రభుత్వం ఇచ్చే 50% సబ్సిడీ పోను రైతులకు కేవలం రూ. 555/– లకే అందజేస్తారు. నాణ్యమైన దాణా అందించడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, పాల దిగుబడి పెరుగుతుందని ఏడీ వివరించారు. మండల పరిధిలోని రైతు సోదరులందరూ తమ సమీపంలోని పశు వైద్యశాలలను సంప్రదించి, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సబ్సిడీ రాయితీని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మంత్రి ఫరూక్ క్యాంప్ కార్యాలయం ముట్టడి విజయవంతం

**జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేసిన మహిళలకు, సీపీఐ శ్రేణులకు సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ధన్యవాదాలు.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



అర్హులైన నిరుపేదలకు ఇళ్లు, సాగుభూమి సాధనకై సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు అత్యంత విజయవంతమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని 20 మండల, పట్టణ కేంద్రాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ పోరాటాన్ని విజయపథాన నడిపించారని కొనియాడారు. ముఖ్యంగా నంద్యాల పట్టణంలో మంత్రి ఎన్ఎండీ ఫరూక్ క్యాంప్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి వందలాది మంది మహిళలు తమ చంటి పిల్లలతో సహా తరలివచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి తక్షణమే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాలకులను, నాయకులను ప్రతి వార్డులోనూ, గ్రామాలలోనూ ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ఆందోళనను ఆయా ప్రాంతాలలో విజయవంతం చేసిన జిల్లాలోని కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, మండల పట్టణ శాఖ కార్యదర్శులకు, కార్యకర్తలకు, మహిళలకు సీపీఐ జిల్లా కార్యదర్శి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసే వరకు సీపీఐ పోరాటం ఆగదని, రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## క్రికెట్ బెట్టింగ్ నిర్వహించినా లేదా ప్రోత్సహించినా, కఠిన చర్యలు



**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 25**

సి.బెళగల్ మండలంలోని కంపాడు గ్రామం నందు బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు ఇటీవలి కాలంలో క్రికెట్ మ్యాచ్‌ల సందర్భంగా అక్రమ బెట్టింగ్ (క్రికెట్ బెట్టింగ్ ) కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో, గ్రామంలో అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గ్రామ ప్రజలకు క్రికెట్ బెట్టింగ్ చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలు వ్యక్తిగతంగా సామాజికంగా తీవ్ర నష్టాలకు దారి తీస్తాయని వివరించారు క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొనడం ద్వారా ఆర్థిక నష్టం మాత్రమే కాకుండా, చట్టపరమైన చర్యలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టంగా తెలియజేయబడింది. ముఖ్యంగా యువత ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు అలాగే, గ్రామంలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించినా లేదా ప్రోత్సహించినా, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించబడింది. నిర్వాహకులు (ఆర్గానిజర్స్ ) పై ప్రత్యేక నిఘా ఉంచబడిందని, ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరడమైనది. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుటలో ప్రజల సహకారం అవసరమని, చట్టాన్ని గౌరవిస్తూ సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని అన్నారు.

# కర్నూలు హైవేపై నెత్తురోడిన రహదారి: ఒకే చోట రెండు ఘోర ప్రమాదాలు

**అపశృతి: బైకిస్ట్‌ను ఢీకొన్న గుర్తుతెలియని వాహనం.. అక్కడికక్కడే మృతి**

**ఘోరం: విచారణ చేస్తున్న పోలీసులపైకి దూసుకెళ్లిన లారీ.. మరో యువకుడు బలి**

**ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రఫీక్**






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు నగర సమీపంలోని జాతీయ రహదారి (44) హంద్రీ బ్రిడ్జిపై మంగళవారం అర్ధరాత్రి మృత్యువు అట్టహాసం చేసింది. కన్నుమూసి తెరిచేలోపు జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాలు ఇద్దరు వ్యక్తులను బలితీసుకోగా, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అత్యంత వేగంగా వచ్చిన లారీ భీభత్సం సృష్టించడంతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైంది. మొదటి ప్రమాదం: గుర్తుతెలియని వాహనం ఢీకొని..మంగళవారం రాత్రి 11:59 గంటల సమయంలో హైదరాబాద్ నుండి బెంగళూరు వైపు వెళ్లే హైవేపై, చెన్నమ్మ సర్కిల్ దాటిన తర్వాత హంద్రీ బ్రిడ్జి వద్ద ఒక ఘోర ప్రమాదం జరిగింది. గుర్తుతెలియని వాహనం ఒక ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. సమాచారం అందుకున్న వెంటనే కర్నూలు ట్రాఫిక్ పీఎస్ నైట్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ (1032) రఫీక్, పిసి (3073) లతో కలిసి 112 కాల్ ఆధారంగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండో ప్రమాదం: మృత్యు శకటమై వచ్చిన లారీ! పోలీసులు ప్రమాద స్థలంలో ఆధారాలు సేకరిస్తూ, ఫోటోలు తీస్తున్న సమయంలో ఊహించని దారుణం జరిగింది. అదే దారిలో అతివేగంగా దూసుకొచ్చిన 5882 నంబర్ గల లారీ, డ్రైవర్ అజాగ్రత్త కారణంగా నియంత్రణ కోల్పోయి నేరుగా ప్రమాద స్థలంలో ఉన్నవారిపైకి దూసుకెళ్లింది. విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రఫీక్ , అక్కడ ఉన్న మరికొందరిని ఢీకొంటూ లారీ బీభత్సం సృష్టించింది. అక్కడే నిలిపి ఉంచిన 7 ద్విచక్ర వాహనాలను లారీ కొంత దూరం ఈడ్చుకుంటూ వెళ్ళింది. ఈ క్రమంలో ఒక యువకుడు లారీ చక్రాల కింద పడి తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. హెడ్ కానిస్టేబుల్ రఫీక్ తో పాటు మరో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. హుటాహుటిన చేరుకున్న ట్రాఫిక్ సీఐ ప్రమాద సమాచారం తెలియగానే కర్నూలు ట్రాఫిక్ సీఐ సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న వాహనాలను, ప్రమాదానికి కారణమైన లారీని క్రేన్ సహాయంతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, హైవేపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న మొదటి వాహనం కోసం మరియు లారీ డ్రైవర్ నిర్లక్ష్యంపై దర్యాప్తు చేస్తున్నారు. ఒక్క రాత్రి వ్యవధిలోనే ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రెడ్డి జనసంఘం కమ్యూనిటీ కన్వెన్షన్ హాల్ స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 24

ఎమ్మిగనూరు పట్టణంలోని కర్నూలు బైపాస్ రోడ్డులో ఉన్న రెడ్డి జనసంఘం కమ్యూనిటీ కన్వెన్షన్ హాల్ నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రెడ్డి జనసంఘం సభ్యులు మరియు స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమావేశమై కమ్యూనిటీ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. భవన నిర్మాణం మరియు సమాజ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందించి, అవసరమైన నిధులు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే రెడ్ల శ్మశాన వాటికను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జనసంఘం సభ్యులు, మున్సిపల్ కమిషనర్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ కు స్థలాన్ని కేటాయించాలి,(సిపిఎం)

గూడూరు పల్లెవెలుగు మార్చి 25



కూరగాయల మార్కెట్ కు స్థలం సరిపోడం లేదని గూడూరులోని మార్కెట్ కు స్థలాన్ని కేటాయించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు, కమిషన్ ఏజెంట్లు, సిఐటియు నాయకులు కలసి ఆర్డిఎంఏ నాగరాజు కమిషనర్ రమేష్ బాబుకు వినతి పత్రాన్ని ఇవ్వడం ఇచ్చారు ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే,మోహన్, సిఐటియు మండల కార్యదర్శి గుంటప్ప,రైతులు భాగ్యరాజు,చాంద్ భాషాలు మాట్లాడుతూ.గూడూరు పట్టణంలో ఉన్న కూరగాయల మార్కెట్ చిన్నదిగా ఉండటం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,కూరగాయల మార్కెట్కు స్థలాన్ని కేటాయించాలని, గూడూరు మండలం తోపాటు ఇతర ప్రాంతాల నుండి కూడా రైతులు తాము పండించిన పంటలను విక్రయించడానికి గూడూరు కూరగాయల మార్కెట్ కు వస్తున్నారని,కానీ మార్కెట్లో స్థలం సరిపోకపోవడంతో వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,కొన్ని సందర్భాలలో మార్కెట్లో స్థలం లేకపోవడంతో రైతులు తమ పంటలను ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లి విక్రయిస్తున్నారని,అలా ఇతర ప్రాంతాలకు విక్రయించడానికి వెళ్లిన రైతులకు రవాణా ఖర్చులు భారమై మరింత ఇబ్బందులకు గురవుతున్నారని,గూడూరు మేజర్ పంచాయతీ నుంచి నగర పంచాయతీకి అభివృద్ధి అయ్యిందే తప్ప కూరగాయల మార్కెట్ మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని,కూరగాయల మార్కెట్ కు స్థలాన్ని కేటాయిస్తే ఇతర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు కూడా వేరే ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే కూరగాయలు విక్రయిస్తారని,ఆ రకంగా గూడూరు మున్సిపాలిటీకి ఆదాయం కూడా పెరుగుతుందని,ఇప్పటికైనా రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే కూరగాయల మార్కెట్ కు స్థలాన్ని కేటాయించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు,కార్యక్రమంలో రైతులు సుంకన్న,శివయ్య ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పెట్రోల్ బంకుల వద్ద రద్దీ




**- వదంతులతో కృత్రిమ కొరత**
**- 'నో స్టాక్' బోర్డులతో మూసివేసిన బంకులు**
**- కొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల క్యూలు**
**- కొరత లేదని స్పష్టం చేసిన ప్రభుత్వం**

పల్లె వెలుగు

హైదరాబాద్ నగరంలో మంగళవారం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనేక పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టి మూసివేయడంతో, తెరిచి ఉన్న కొన్ని బంకుల వద్ద కిలోమీటర్ల మేర వాహనాల క్యూలు కనిపించాయి. ఒక్కసారిగా పెరిగిన డిమాండ్‌తో నగరంలోని పలు ప్రాంతాల్లో రద్దీ పరిస్థితి నెలకొంది. ఉప్పల్, మల్లాపూర్, ఘట్‌కేసర్, అత్తాపూర్, కాటేదాన్, చంద్రాయణగుట్ట వంటి ప్రాంతాల్లో అనేక పెట్రోల్ పంపులు మూసివేయబడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కొన్నిచోట్ల తెరిచి ఉన్న బంకుల వద్ద కార్లు, ఆటోలు, బైక్‌లతో భారీగా క్యూలు ఏర్పడ్డాయి. నాంపల్లిలో సీఎన్‌జీ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద ఆటోలు గంటల తరబడి బారులు తీరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.ఈ పరిస్థితిపై తెలంగాణ పౌరసరఫరాల శాఖ స్పందిస్తూ రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ లేదా వంట గ్యాస్‌కు కొరత లేదని స్పష్టం చేసింది. కొన్ని తప్పుడు వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై ఒక్కసారిగా ఇంధనం నింపుకోవడానికి బంకులపైకి రావడంతో కృత్రిమ కొరత ఏర్పడిందని వివరించింది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ముందస్తు చెల్లింపుల విధానంలో చేసిన మార్పుల వల్ల కొందరు డీలర్లకు తాత్కాలిక ఇబ్బందులు ఎదురైన మాట నిజమేనని, అయితే సరఫరాపై ప్రభావం లేదని పేర్కొంది. ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేయడం లేదా బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రజలు వదంతులను నమ్మవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తోందని తెలిపారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ కూడా ప్రజలను అప్రమత్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా సందేశం విడుదల చేశారు. నగరంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు -గిట్టుబాటు ధరపైనే రైతుల ఆశలు

పల్లె వెలుగు



గతేడాది బ్యారన్‌కు రూ.4 లక్షలు నష్టం?. రాష్ట్రంలో పొగాకు వేలం బుధవారం నుంచి ప్రారంభం కానుంది. పొదిలి, కందుకూరు కేంద్రాల్లో కొనుగోళ్లకు పొగాకు బోర్డు అధికారులు ఏర్పాట్లు చేశారు. సగటు ధర కిలోకు రూ.270 ఇస్తేనే ఈ ఏడాది నష్టపోకుండా బయటపడతారని పొగాకు రైతులు చెప్తున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై 40 శాతం జిఎస్‌టి, ఎక్సైజ్ డ్యూటీలు వేసింది. దీంతో, ఈ నెల ఒకటో తేదీ నుంచి ఒక సిగరెట్ ధర రూ.18 నుంచి రూ.25కు చేరింది. కేంద్రం వేసిన పన్నులను సాకుగా చూపి పొగాకు ఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నామని, పొగాకు పంటకు ఎక్కువ ధర ఇవ్వలేమనే ప్రచారాన్ని నెల రోజుల నుంచే ట్రేడర్లు మొదలుపెట్టారు. కర్ణాటకలో ఇటీవల వేలం ప్రారంభమైంది. మొదట్లో కిలో గరిష్ట ధర రూ.320 ఇచ్చారు. ఆ తర్వాత రూ.250కు తగ్గించారు. మన రాష్ట్రంలోని రైతులు గిట్టుబాటు ధర కోసం ఆశతో ఉన్నారు. 2024లో కిలోకు రూ.270 వచ్చింది. 2025లో రూ.220 మాత్రమే ధర లభించడంతో బ్యారన్‌కు రూ.4 లక్షల వరకూ నష్టపోయారు. దీంతో, గిట్టుబాటు ధర కోసం వేలం కేంద్రాల్లో రైతులు ఆందోళన చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు. వేలం కేంద్రాలను గతేడాది సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్ తదితరులు సందర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను మార్కెట్లోకి ప్రవేశపెట్టాలని కోరినా పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట ఎక్కువ పండించారనే సాకుతో.. రాష్ట్రంలో ఈ ఏడాది పొగాకు పంట ఉత్పత్తి 142 మిలియన్ కిలోలకు అనుమతించారు. వాతావరణం అనుకూలంగా లేనందున దిగుబడి ఎకరాకు ఏడు క్వింటాళ్లు మించలేదు. అయితే, సాగు పెరగడంతో అదనంగా మరో 90 మిలియన్ కిలోలు మార్కెట్లోకి వస్తుందని వ్యాపారులు, బోర్డు అధికారులు అంచనా వేశారు. రైతులు మాత్రం ఇంత రాకపోవచ్చంటున్నారు. కేంద్రానికి సిగరెట్లపై పన్నుల ద్వారా గత గణాంకాల ప్రకారం ఏటా రూ.40 వేల కోట్లు వచ్చేది. ఇప్పుడు అదనంగా 40 శాతం జిఎస్‌టి, ఎక్సైజ్ డ్యూటీలు విధించడంతో కింగ్‌సైజు ఒక సిగరెట్‌పై ధర రూ.18 నుంచి రూ.25కు పెరిగింది. సిగరెట్ల ధరలు పెరగడం వల్ల వ్యాపారులకు లాభాలు పెరిగాయి. అయితే, పొగాకు ధర తగ్గించే కుట్రలు ట్రేడర్లు చేస్తున్నారు. అయితే, సాగు పెరగడంతో అదనంగా మరో 90 మిలియన్ కిలోలు మార్కెట్లోకి వస్తుందని వ్యాపారులు, బోర్డు అధికారులు అంచనా వేశారు. ఎక్కువ ధర ఇవ్వలేమనే ప్రచారం ముందుగానే మొదలుపెట్టారు. సగటు ధర రూ.270 ఇవ్వాలి : జె.జయంతిబాబు, ఎపి రైతు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు పొగాకు కిలోకు సగటు ధర రూ.270, గరిష్ట ధర రూ.300 ఇవ్వాలి.పంట ఉత్పత్తి 142 మిలియన్ కిలోలకు అనుమతించారు. వాతావరణం అనుకూలంగా లేనందున దిగుబడి ఎకరాకు ఏడు క్వింటాళ్లు మించలేదు. అయితే, సాగు పెరగడంతో అదనంగా మరో 90 మిలియన్ కిలోలు మార్కెట్లోకి వస్తుందని వ్యాపారులు, బోర్డు అధికారులు అంచనా వేశారు. రైతులు మాత్రం ఇంత రాకపోవచ్చంటున్నారు. కేంద్రానికి సిగరెట్లపై పన్నుల ద్వారా గత గణాంకాల ప్రకారం ఏటా రూ.40 వేల కోట్లు వచ్చేది. ఇప్పుడు అదనంగా 40 శాతం జిఎస్‌టి, ఎక్సైజ్ డ్యూటీలు విధించడంతో కింగ్‌సైజు ఒక సిగరెట్‌పై ధర రూ.18 నుంచి రూ.25కు పెరిగింది. సిగరెట్ల ధరలు పెరగడం వల్ల వ్యాపారులకు లాభాలు పెరిగాయి. అయితే, పొగాకు ధర తగ్గించే కుట్రలు ట్రేడర్లు చేస్తున్నారు. ఎక్కువ ధర ఇవ్వలేమనే ప్రచారం ముందుగానే మొదలుపెట్టారు. సగటు ధర రూ.270 ఇవ్వాలి : జె.జయంతిబాబు, ఎపి రైతు సంఘం తుపాను వల్ల ఒక మూట నారును రూ.5 వేల నుంచి రూ.7 వేలు పెట్టి కొనాల్సి వచ్చింది. ఎకరాకు పెట్టుబడి రూ.1.80 లక్షల నుంచి రూ.2.50 లక్షలు అయింది. గిట్టుబాటు ధర ఇవ్వకుంటే కౌలు రైతులు మరింత తీవ్రంగా నష్టపోతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని గిట్టుబాటు ధర కల్పించాలి. వ్యాపారులు సిండికేట్ కాకుండా చూడాలి.

# రోడ్ల విస్తరణతో రాష్ట్రానికి నూతన దిశ



**అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన**

**6092 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి మహత్తర ప్రణాళిక**

**రూ.13,006 కోట్లతో 34 ప్యాకేజీలలో టెండర్లు**

**పారదర్శక చెల్లింపులు, నాణ్యతపై ప్రత్యేక దృష్టి**

పల్లె వెలుగు

రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మౌలిక వసతులను బలోపేతం చేసి, సమగ్ర అభివృద్ధికి బాటలు వేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అసెంబ్లీలో స్పష్టం చేశారు. హెచ్ఏఎం ఫేజ్1 కింద భారీ స్థాయిలో రహదారి నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను కలుపుతూ మొత్తం 6,092.37 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ మహత్తర ప్రాజెక్ట్ కోసం రూ.13,006 కోట్ల వ్యయంతో 34 ప్యాకేజీలలో టెండర్లను ఆహ్వానించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం 24 ప్యాకేజీలకు సంబంధించిన టెండర్ల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోందని, మిగిలిన 10 ప్యాకేజీల ప్రక్రియను వచ్చే వారం రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తయ్యగానే పనులను వేగంగా ప్రారంభించి, నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా 'డైరెక్ట్ డెబిట్ మెకానిజం' అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఈ విధానం ద్వారా చెల్లింపుల్లో పూర్తి పారదర్శకతను పాటిస్తూ, పనుల నాణ్యతను కూడా కాపాడగలమని చెప్పారు. గతంలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఈసారి నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి రహదారులు ముఖ్య ఆధారమని, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సౌకర్యవంతమైన రవాణా కల్పించడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. రోడ్ల విస్తరణతో పరిశ్రమలు, వ్యాపారాలు అభివృద్ధి చెందడమే కాకుండా, పెట్టుబడులు కూడా ఆకర్షితమవుతాయని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన రహదారులు అందించడం ద్వారా ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు. ఇక ప్రభుత్వ లక్ష్యం కేవలం రోడ్ల నిర్మాణం మాత్రమే కాకుండా, దీర్ఘకాలికంగా ఉపయోగపడే మౌలిక వసతులను సృష్టించడం అని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే కాలంలో రాష్ట్రాన్ని రవాణా రంగంలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు మరిన్ని సంస్కరణలు చేపడతామని అసెంబ్లీలో వెల్లడించారు. మొత్తంగా ఈ ప్రణాళిక ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపు రానుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.రైతుల సమస్యలపై కూడా సీతక్క తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్ల రుణమాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం, రైతుల రుణమాఫీ విషయంలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని విమర్శించారు. వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్న రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, వారికి సరైన మద్దతు అందడం లేదని పేర్కొన్నారు. రైతుల సంక్షేమంపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వ వైఖరిని సీతక్క ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయకుండా, వాటిపై ఫోటోలు ముద్రించాలని అడగడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పేద ప్రజలకు అవసరమైన ఆహార భద్రతను కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ విధానం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కులను కాపాడటంలో ఎలాంటి రాజీ పడబోమని సీతక్క స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాలను సాధించేందుకు అవసరమైతే కేంద్రంపై మరింత ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం పోరాటం కొనసాగిస్తామని ఆమె హామీ ఇచ్చారు. మొత్తానికి కేంద్ర ప్రభుత్వ విధానాలపై రాష్ట్ర నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం మరింత చర్చలు, చర్యలు అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

# అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి :వైఎస్.షర్మిల

పల్లె వెలుగు

పంట నిల్వ చేసుకునేందుకు ప్రాసెసింగ్ ప్లాంట్ కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలి. అరటి కి కనీసం గిట్టుబాటు ధర 12 వేలు రూపాయలు ఇవ్వాలి. ధరల స్వీకరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలి : రాష్ట్ర పిసిసి చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి?. ప్రజాశక్తి కడప : పంట నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కడపకు వచ్చిన వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వ్యానులో అరటి గెలలు వేసుకొని ర్యాలీగా కడప కలెక్టరేట్ కు చేరుకున్నారు. పంట నష్టపోయిన అరటి రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడారు. నిన్న పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని కసునూరు గ్రామంలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నానన్నారు. రైతులు తమ దఅష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు. అకాల వర్షానికి అరటి తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. మన రాష్ట్రంలో అరటి 70 నుంచి 80 లక్షల వరకు పండిస్తున్నారని తెలిపారు. 58 శాతం రాయలసీమ నుండి అరటి పండుతోందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేక కొట్టుమిట్టాడుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను 26 వేల రూపాయలు పలికిన అరటి ఈరోజు 6 వేల రూపాయల కన్నా తక్కువగా పడిపోయిందన్నారు. దేశంలోనే మన రాష్ట్రంలో బెస్ట్ క్వాలిటీ అరటి పంట సాగు అవుతుందని, ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేసుకుంటారన్న నమ్మకంతో రైతులు అరటి పంటను పండించారన్నారు. ప్రస్తుతం రేటు పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు లేక ప్రాసెసింగ్ ప్లాంట్ లు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతోపాటు మార్కెటింగ్ సపోర్ట్ కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అరటికి కనీస గిట్టుబాటు ధర 12 వేల రూపాయలు కల్పించాలన్నారు. ధరల స్త్రీ కరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలన్నారు. అసలు జగన్ మోహన్ రెడ్డి మా టార్గెట్ కానే కాదు : షర్మిల వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి అన్నారు. పులివెందుల అరటి రైతులతో కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ప్లాంట్ పూర్తిగా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. దానికి జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ డ. 2023లో పులివెందులలో ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభించాలని చెప్పుకుంటున్నారన్నారు. ఆయన చెప్పిన మాటల్లో నిజం లేదన్నారు. అరటి పండుతోందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేక కొట్టుమిట్టాడుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను 26 వేల రూపాయలు పలికిన అరటి ఈరోజు 6 వేల రూపాయల కన్నా తక్కువగా పడిపోయిందన్నారు. దేశంలోనే మన రాష్ట్రంలో బెస్ట్ క్వాలిటీ అరటి పంట సాగు



అవుతుందని, ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేసుకుంటారన్న నమ్మకంతో రైతులు అరటి పంటను పండించారన్నారు. ప్రస్తుతం రేటు పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు లేక ప్రాసెసింగ్ ప్లాంట్ లు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతోపాటు మార్కెటింగ్ సపోర్ట్ కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అరటికి కనీస గిట్టుబాటు ధర 12 వేల రూపాయలు కల్పించాలన్నారు. ధరల స్త్రీ కరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలన్నారు. అసలు జగన్ మోహన్ రెడ్డి మా టార్గెట్ కానే కాదు : షర్మిల వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి అన్నారు. పులివెందుల అరటి రైతులతో కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ప్లాంట్ పూర్తిగా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. దానికి జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ డ. 2023లో పులివెందులలో ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభించాలని చెప్పుకుంటున్నారన్నారు. ఆయన చెప్పిన మాటల్లో నిజం లేదన్నారు. అసలు నిజం ఏమిటంటే 2024 మార్చి 11న ఎన్నికల కోడ్ వచ్చే ముందు ప్రాసెసింగ్ ప్లాంట్ పనులు పూర్తిగా కాకపోయినా జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. ఏదైనా చెప్పితే అందులో నిజం ఉండాలన్నారు. కుటుంబ వ్యవహారాలు, ఆస్తులకు సంబంధించిన విషయం గురించి మా తల్లి విజయమ్మ ఎవరు మాట్లాడకండి అని చెప్పినా కూడా వైసిపి మాట్లాడుతుందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని, మీరు మమ్మును టార్గెట్ చేస్తూ మాట్లాడితే మేము టార్గెట్ చేస్తామని సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, నియోజకవర్గ ఇన్చార్జ్ లు ధ్రువ కుమార్ రెడ్డి, ఇర్ఫాన్, శివ మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజరు సుశీల్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మాయాన అర్షమతుల్లా ఖాన్, నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, పాలగిరి శివ, పార్టీ నాయకులు పాల్గన్నారు.

# భారత రైతాంగ సమస్యలకు పరిష్కారం ఎప్పుడు




వ్యవసాయ సంక్షోభ నివారణకు, రైతు ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు ఆదాయ-సామాజిక భద్రత చేకూర్చేందుకు సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి (సి2 ప్లస్ 50 శాతం) చట్టబద్ధ ఎం.ఎస్.పి ధరలు ప్రకటించాలని 2006 లోనే నివేదిక నిచ్చినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. రైతాంగ సమస్యల పరిష్కారం చేస్తానని 2021 డిసెంబర్ 9వ తేదీన ఇచ్చిన లిఖితపూర్వక హామీని తుంగలో తొక్కడమేకాక, కనీస మద్దతు ధరల విధానానికి మంగళం పాడుతూ "జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానం" (ఎన్.పి.ఎఫ్.ఎ.ఎమ్)ను ప్రకటించి, "పంట ధర ఇన్సూరెన్స్" ముసుగులో ఎం.ఎస్.పి ని ఎత్తివేసే ద్రోహానికి ఎన్‌డిఎ కేంద్ర ప్రభుత్వం పూనుకొంది. 2000 నుండి 2013 మధ్య కాలంలో ఎం.ఎస్.పి ధరలు తక్కువగా నిర్ణయించబడటం వలన 23 పంటల పైన భారత రైతాంగానికి రూ.45 లక్షల కోట్ల మేరకు నష్టం వాటిల్లిందని ఒ.ఇ.సి.డి-ఐ.సి.ఆర్.ఐ.ఇ.ఆర్ సంస్థలు పేర్కొన్నాయి. సగటున ఏటా రైతాంగానికి రూ.3 లక్షల కోట్లు నష్టం వాటిల్లుతోంది. ఉదాహరణకు క్వింటాలు వరి ధాన్యానికి రూ.766, మొక్కజొన్నకు రూ.704, జొన్నకు రూ.1,110, కందికి రూ.2,874, మినుముకు రూ.2646, పెసరకు రూ.2,446, పత్తికి రూ.2365 చొప్పున నష్టపోతున్నారు. అందుకే చట్టబద్ధ ఎం.ఎస్.పి ధరలను ప్రకటించాలని పట్టుబడుతున్నాం. ప్రైవేట్ వారికోసమే విద్యుత్ సవరణ చట్టం. వ్యవసాయానికి ఉచిత/తక్కువ టారిఫ్‌తో విద్యుత్, బలహీన వర్గాల పేదలకు రాయితీ విద్యుత్‌లను తొలగించి, మొత్తం ఖర్చులన్నిటితో లెక్కించిన టారిఫ్‌ను, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించి, నెలలో ముందుగానే సెల్‌ఫోన్ల తరహాలో బిల్లులు వసూలు చేయాలనే దుష్ట విధానాన్ని ఎన్.డి.ఎ. ప్రభుత్వం తెచ్చింది. అంతేకాక పలు దశాబ్దాల కాలంలో ప్రజల నుండి పన్నుల ధనం, బ్యాంకుల నుండి/పి.ఎఫ్.సి నుండి రుణాలతో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, విద్యుదుత్పత్తి సంస్థలు, డిస్కమ్‌లతో సహా కారుచౌకగా (బుక్ వాల్యూకు) ప్రైవేట్ వారికి కట్టబెట్టే ఈ దుష్ట చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం. విత్తన చట్టం రైతాంగ వ్యతిరేకం. విత్తన చట్టం 1966 లోని లోపాలను సరిచేయడానికి బదులు, విదేశీ విత్తన కంపెనీల ప్రయోజనాలను మెరుగు పరిచేందుకు తీసుకువచ్చిన ఈ చట్టంలో నాణ్యత లేని నకిలీ విత్తనాల వల్ల రైతులకు చేకూరిన నష్టానికి పరిహారం గురించి లేకపోవడం అత్యంత ఆశ్చర్యకరం. బహుళజాతి, విదేశీ విత్తన కంపెనీల తెరచాటు సూచనలతో రూపొందించబడిన ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి చట్టాన్ని అమలు చేయాలి/. గ్రామీణ నిరుపేదలకు ఉపాధిని, ఆదాయాన్ని సమకూరుస్తూ, ఆహార భద్రతను పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో గాంధీజీ పేరు తొలగించడమేకాక, రాజ్యాంగం లోని ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా, రాష్ట్రాల హక్కులను హరిస్తూ, రాష్ట్రాలను సంప్రదించకుండానే 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం ద్వారా దేశంలోని కోట్లాదిమంది నిరుపేదలకు ఎన్.డి.ఎ ప్రభుత్వం ద్రోహం చేస్తున్నది. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి చట్టాన్ని అటకెక్కించడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశంగా కనబడుతోంది. అందువలననే వి.బి.గ్రామ్‌జీ పథకాన్ని ఉపసంహరించిడమరికొన్ని మార్పులతో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పంట భూములను లాక్కోవడం ఆపాలి. షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులాలు, ఇతర అణగారిన, వెనుకబడిన వర్గాల, పేదల ప్రయోజనాలను పరిరక్షించేందుకు భారత రాజ్యాంగం పేర్కొన్న సూత్రాలను భారత సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పులను దృష్టిలో వుంచుకొని, వాటికి భంగం కలుగని రీతిలో భూములను కేటాయించడం అవసరం. కేవలం పారిశ్రామికవేత్తలు కోరిన చోట, కోరినంత విస్తీర్ణాన్ని ఇవ్వాలనుకోవడం తగదు. ప్రజా ప్రయోజనం కోసం మాత్రమే ప్రభుత్వం భూమిని సేకరించాలని, రైతుల పంట పొలాలను, ముఖ్యంగా బలహీన వర్గాలకు ఎసైన్ చేసిన భూములను తీసుకోరాదని డిమాండ్ చేస్తున్నాం. నూతన జాతీయ సమగ్ర కౌలు చట్టం అవసరం కౌలు రైతులు అత్యధికంగా భూమి లేని, సన్నకారు, చిన్న రైతులు, బలహీన వర్గాలకు చెందినవారు. కౌలు రైతులకు బ్యాంకులు రుణాలను అందించడం లేదు. ఈ సమస్యను అధిగమించేందుకు నీతి ఆయోగ్ సంస్థ "మోడల్ ల్యాండ్ లీజ్ చట్టాన్ని" అమలు చేయాలని రాష్ట్రాలకు పంపించింది. అయితే ఈ చట్టం ప్రకారం రైతు తన భూమిని ఫలానా వ్యక్తికి కౌలుకిచ్చినట్లుగా సంతకం చేయాల్సి వుంటుంది. వెనుకటి కాలంలో వున్న కౌలు చట్టాలు రద్దయ్యాయన్న సమాచారం తెలియకపోవడం, తన భూయాజమాన్య హక్కుకు భంగం కలుగుతుందేమోనన్న అనుమానంతో రైతులలో అత్యధికులు సంతకం చేయడానికి ముందుకు రావడం లేదు. ఫలితంగా కౌలు రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద, ధనిక రైతుల వద్ద హెచ్చు వడ్డీలకు రుణాలు తీసుకోవలసిన పరిస్థితులున్నాయి. రూ.2 లక్షల వరకు కొల్లేటరల్ సెక్యూరిటీ లేకుండానే రైతులకు రుణాలివ్వాలని రిజర్వు బ్యాంకు ఆదేశాలున్నప్పటికీ, బ్యాంకులు పాటించకపోవడం క్షమార్హం కాదు. బ్యాంకుల ఆలోచనా సరళిలో మార్పు అవసరం. లక్షలాదిమంది రైతులు, కౌలు రైతులు, చిరు వ్యాపారులు, చేతివృత్తుల వారు తదితరులకు రుణాలు ఇస్తే అదనపు సిబ్బంది, సర్వీసులో అదనపు వ్యయం, రికవరీకి అదనపు వ్యయం అవుతాయి. కొద్దిమంది బడా బాబులకు, భారీ పరిశ్రమలకు రుణాలు ఇస్తే టార్గెట్లు పూర్తవుతాయనే ఉద్దేశ్యంతో బ్యాంకులుండటం శోచనీయం. కౌలు రైతులందరికీ భూయజమాని సంతకం వున్నా లేకున్నా గ్రామ వ్యవసాయోద్యోగి సమాచారం మేరకు రుణం అందించాలి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం). కావున నూతన జాతీయ సమగ్ర కౌలు చట్టాన్ని తీసుకురావలసిన అవసరం వుంది.

# వంట ఎలా చేస్తున్నారు -రాష్ట్ర వ్యాప్తంగా సర్వే



అమరావతి : రాష్ట్రంలో ప్రజలు వంటకు వినియోగిస్తున్న ఇంధనంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 'వంట ఎలా చేస్తున్నారు?' అంటూ ప్రభుత్వ సిబ్బంది ఇళ్ల దగ్గరకు వచ్చి ఆరా తీయడం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఈ వివరాలు సేకరిస్తున్నారు. 'ఎపి గ్యాస్ వినియోగదారుల సర్వే 2026' పేరుతో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియ లక్ష్యాలను మాత్రం అధికారులు వెల్లడించడం లేదు. గ్యాస్, కిరోసిన్, కట్టెలు, గోబర్ గ్యాస్, పైపుడ్ న్యాచురల్, విద్యుత్‌లలో ఏ ఇంధనాన్ని వంట కోసం వాడుతున్నారన్న వివరాలను సిబ్బంది సేకరిస్తున్నారు. ఒకే ఇంధనం వాడుతున్నారా? రెండు, అంతకన్నా ఎక్కువ ఇంధనాలను వినియోగిస్తున్నారా అన్న అంశంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంధన వినియోగంలో ఉన్న వ్యత్యాసాలకు సంబంధించిన వివరాలను కూడా అధికారులు సేకరిస్తున్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం నేపథ్యంలో ఈ సర్వే ప్రారంభించడం చర్చనీయాంశంగా మారింది. పైనుండి వచ్చిన ఆదేశాల మేరకు వివరాలు సేకరిస్తున్నట్లు దిగువ స్థాయి సిబ్బంది చెబుతుంటే, ఉన్నతస్థాయి అధికారులు మాత్రం పెదవి విప్పడం లేదు. అయితే, ప్రజానీకాన్ని పైప్డ్ నెట్ వర్క్ గ్యాస్ (పిఎన్‌జి) వైపు మళ్లించాలంటూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాలకు దిశా నిర్దేశం చేసిన నేపథ్యంలో సర్వే లక్ష్యం కూడా అదే అయిఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. లోపాయికారీ హెచ్చరిక కూడా తాజా సర్వేలో మొత్తం కుటుంబాలను కవర్ చేసేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి వంటకు వినియోగించే విధానాన్ని తెలుసుకోనున్నారు. అలాగే సర్వే సందర్భంగా లోపాయికారీ హెచ్చరికలు కూడా జారీ చేయాలని నిర్ణయించారు. సర్వేలో వివరాలు పూర్తిగా వెల్లడిస్తే భవిష్యత్తులో వివిధ అంశాల్లో లబ్ధికి ఆస్కారం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. లేకుంటే ఇబ్బందులు తప్పవన్న సందేశాన్ని కూడా ఇస్తున్నట్లు సమాచారం.

# బేతంచెర్ల నగర పంచాయతీ సర్వ సభ్య సమావేశం

పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మార్చి 25):--






బేతంచెర్ల నగర పంచాయితి కార్యాలయం నందు కమీషనర్ డి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో సాదారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగరాభివృద్ధికి సంభందించిన 25 అంశాలను కౌన్సిల్ సమావేశంలో ఎఈ మధుతేజ చదువుతూ సభలో ప్రవేశ పెట్టడం జరిగింది. కొన్ని అంశాలపై సమావేశంలో కౌన్సిల్ సభ్యులు గత సమావేశాలలో చర్చించి సభ ఆమోదం తెలిపిన వాటిని, ఇంతవరకు కూడా చేయలేదని పలు అంశాలపై ప్రశ్నలు సందించడం జరిగింది. కౌన్సిలర్లు లేవనెత్తిన ప్రశ్నలకు కమీషనర్ హరిప్రసాద్ సమాధానాలను వివరించి చెప్పడమైనది. చివరగా చైర్మన్ చలం రెడ్డి మాట్లాడుతూ నగర పంచాయితిలో పనులు చేసే అధికారులు బాధ్యతాయుతంగా పనులు చేయాలని, కౌన్సిలర్ల ద్వారా వచ్చే పట్టణ ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారులు పనులు పూర్తి చేయాలన్నారు. అలా చేయకుంటే, ఏ విధంగా అజెండా అంశాలపై కౌన్సిలర్లు ఆమోదం తెలియ జెస్తారని అన్నారు. కౌన్సిలర్లు సూచించిన త్రాగు నీరు, డ్రైనేజి, రోడ్ల ఇతరాత్ర సమస్యలును పరిష్కరించాలని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో త్రాగు నీటి కొరత లేకుండా, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ బేతంచెర్ల పట్టణంను అభివృద్ధి చేయాలన్నారు. ఈ సమావేశంలో పోలూరు ఆదిలక్ష్మి, నంద్యాల కుమారి, ఇబ్రహీం, కోట్ల మధుసూదన్, రామాంజనేయులు, రామ్ గోపాల్, మధుకుమార్ తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం రిటైర్డ్ అయిన పారిశుద్ధ కార్మికులకు సన్మాన కార్యక్రమం జరిగింది.

# కృత్రిమ మేధ చెప్తున్న కొత్త పాఠం

పల్లె వెలుగు

చిన్నప్పుడు మన పాఠశాలల్లో మనల్ని వారానికో, మాసానికో ఒకసారి ఏదో ఒక అంశంపై స్వంతంగా వ్యాసం రాయమనేవాళ్ళు. కిందా మీదా పడి ఎక్కడెక్కడ నుంచో సమాచారం సేకరించుకొని రాసేవాళ్ళం. అందులో ఏవేవో ఆలోచనల్ని చొప్పించే వాళ్ళం. అందంగా రాయడానికి కుస్తీ పట్టేవాళ్ళం. మనకంటూ ఏదో ఒక ప్రత్యేకత వుండాలని తాపత్రయం పడేవాళ్ళం. ఇందులో కాపీలు ఉండేవి కావు. ఒకరి మీద ఆధారపడ్డం అసలే వుండేది కాదు. డౌన్లోడ్ చేసుకోడానికి తావే లేదు. అంతా సొంత ప్రయత్నం. ఏ శుక్రవారమో వక్తృత్వ పోటీలు పెట్టేవారు ఒక్కోసారయితే అప్పటికప్పుడు ఏ విషయం మాట్లాడాలో చెప్పేవారు. ఎలా మొదలు పెట్టాలి? ఎలా ముగించాలి? అనేదానిపై తర్జనబర్జన పడేవాళ్ళం బెరుగ్గా ఉండేది. అయినా సవాలుగా స్వీకరించేవాళ్ళం. అప్పటికి తోచింది గడగడా చెప్పేవాళ్ళం. చప్పట్లు కొట్టించుకొనే వాళ్లం. అప్పుడు మనకు చాట్ పిజిటి లేదు, గూగుల్ శోధన లేదు. వారాంతాల్లో ఏదో ఒక పుస్తకం నవలో నాటకమో చదవమనేవాళ్లు. పుస్తకాలు ఇంటికిచ్చేవాళ్ళు చదివే రమ్మనే వాళ్ళు ఎలాగో ఒకలాగున వాటితో కుస్తీ పట్టేవాళ్ళం. తిరగేసి మరగేసి చదివే వాళ్ళం. ఏవేవో ఆలోచనలు కొత్త కొత్తవి ముసురుకునేవి. ఎక్కడెక్కడికో వెళ్లే వాళ్ళం. చదివిన దాని గురించి క్లాసులో చెప్పమనేవాళ్లు ముందు బెరుగ్గా అనిపించినా ఇష్టం వచ్చింది చెప్పేవాళ్ళం. ఇతర పిల్లలు చెప్పే దానితో పోల్చుకొనే వాళ్లం, నేర్పుకొనే వాళ్లం. అప్పుడు మనకు కృత్రిమ మేధ తోడుండేది కాదు. చదువుకొనే రోజుల్లో ఇవన్నీ మనల్ని ఊహాలోకంలో విహరింపజేసేవి. ఆలోచన తరంగాల్లో ఓలలాడించేవి. భాషా క్రీడలకు పురమాయించేవి. పఠన సామర్థ్యాన్ని, తార్కికతను నసలెత్తించేవి. తెలియని భరోసానిచ్చేవి. ఒక క్రమంలో ఇవన్నీ మనల్ని మనంగా తీర్చిదిద్దేవి. ఇందులో స్వప్రయత్నం వుంది. మనకు మనం మెదడుకు పదును పెట్టుకోవడం వుంది. ఒక్క మాటలో చెప్పాలంటే మానవ సహజాతం ఇందులో ఇమిడి ఉంది. ఒక క్రమానుగత వికాసం వుంది. అన్నిటికీ మించి మొగ్గలు తొడిగే సృజనాత్మకత వుంది. ముందు తరం కంటె తర్వాతి తరపు మానవ సంతతి తన తెలివితేటలు, సామర్థ్యాలు పెంచుకుంటూ పోతోందంటే దాని రహస్యం ఇక్కడే ఉంది. మానవ జాతిని మహోన్నత తీరాలకు చేర్చిన వారసత్వం. ఇప్పుడిదంతా కృత్రిమ మేధతో తారుమారయ్యేలా కనిపిస్తోంది. మన పిల్లలు ఏ ప్రశ్నకైనా, ఏ ప్రాజెక్టుకైనా, ఏ సమాచారానికైనా గూగుల్‌నో, చాట్ పిజిటినో, మరొక దాన్నో ఆశ్రయిస్తున్నారు. ఆగమేఘాల మీద ఏదో ఒక తక్షణ సమాచారం, సహకారం వాటి నుంచి లభిస్తోంది. ఏ విచక్షణా, స్వీయ ప్రయత్నం లేకుండా దాన్ని వాడేస్తున్నారు. ఇందులో తమదంటూ బుర్ర ఏమీ వుండడం లేదు. ఈ ధోరణి ఎంత దూరం వెళ్లిందంటే డెన్మార్క్ లాంటి దేశాలు ఫోన్లను, టాబ్ లను, ఇతర డిజిటల్ పరికరాలను చదువుల్లో పిల్లలు వాడరాదని నిషేధం పెట్టాయి. పాత పద్ధతికి మళ్ళీ వెళ్ళిపోతున్నాయి. ఇది ఇక్కడితో ఆగడం లేదు. మన పరిశోధన రంగానికి కూడా పాకి దాన్ని సైతం భ్రష్టు పట్టిస్తోంది. గత రెండేళ్లుగా ఇబ్బడి ముబ్బడిగా పరిశోధనా పత్రాలు వెలువడ్డానికి కారణం మన అన్వేషణలు పెరగడం కాదు, కృత్రిమ మేధ అందిస్తున్న రెడీమేడ్ సమాచారం మాత్రమేనంటున్నారు తప్పుడు పద్ధతులు, ఎక్కడెక్కడి చెత్తా పరిశోధనగా మారడం ఈ రోజుల్లో సాధారణం అయిపోయాయనీ, చివరికి ఇది మన మేధా సంపత్తి మీదా, నిజాయితీగా కష్టించి చేసే అన్వేషణల మీదా తీవ్ర ప్రభావం కలిగిస్తున్నాయనీ ఆందోళన మొదలైంది. గల్‌గోటియా విశ్వవిద్యాలయం వారి చైనా కృత్రిమ కుక్క ఎలా మన పరువు తీసిందో చూచాం. క్రమంగా మన విద్యాసంస్థలు కూడా దీనికి తగినట్టే మారిపోతున్నాయి. స్వీయ పఠనం, రచన, ఆలోచన, వ్యక్తీకరణలకు మన చదువుల్లో కాలం చెల్లుతోంది. కార్పొరేట్ నైపుణ్యాలు అందించడమే మన గొప్ప గొప్ప విశ్వవిద్యాలయాలకు సైతం పరమావధిగా మారుతోంది. దీంతో భాషలకు, సామాజిక శాస్త్రాలకు తావు లేకుండా పోతోంది. సర్వం స్టెమ్ (ఎస్.టి.ఇ.ఎమ్) మయమవుతోంది. భాషను పోగొట్టుకున్న విద్యావంతులు ఏమవుతారు? సామాజిక శాస్త్రాలు చదవని పిల్లల మానసిక స్థితి ఎలా వుంటుంది? ఊహలు, కలలు, భావోద్వేగాలు లేని జీవితం సారహీనంగా మారదా? మనిషిని మనిషి గాకుండా చేసి డొల్లగా మార్చదా? చివరికి మనిషి యంత్రంగా మారిపోడా? ఆఖరికిది హోమోసేపియన్ల అంతానికి దారి తీసినా ఆశ్చర్యం వుండదు గదా! మన దగ్గర ఎంత సాంకేతిక పరిజ్ఞానం ఎన్ని సులభ పద్ధతులు, ఏ వేగం వున్నాయని కాదు. ఇవన్నీ ఎంత మానవ కేంద్రంగా ఉన్నాయన్నది ముఖ్యం. మనిషికి ఎంత గౌరవం, ఎంత సామర్థ్యం, ఎంత విచక్షణ అందిస్తాయన్నది కీలకం. అంతిమంగా ఇవి మనల్ని సమానత్వం, సామాజిక న్యాయాల వైపు నడిపిస్తాయా మరిన్ని గోడలు నిర్మిస్తాయా అన్నది అసలు విషయం. మనలాంటి ఇప్పుడే ఎదుగుతున్న దేశాల్లో ఈ సమస్యలు మరింత క్లిష్టంగా వుంటాయి. మన సమాజమే ఎగుడుదిగుడు సమాజం మనవి అరకొర చదువులు. మిడిమిడి జ్ఞానపు మధ్య తరగతి మంచీచెడుల్ని వింగడిస్తున్న కాలం మనది. ప్రైవేటు రంగం ఏ అదుపూ బాధ్యతా లేకుండా సకల రంగాల్లోకి అల్లుకుపోయిన దేశం మనది. ఇప్పటికే మన దేశంలో 80 కోట్ల వైఫై కనెక్షన్లున్నాయి. దాదాపు పది కోట్ల మంది నిత్యం చాట్ పిజిటి వాడే వాళ్ళున్నారు. అయినా ఈ రంగంలో మనవి ఇంకా ఓనమాలే! రాబోయే రెండేళ్లలో కృత్రిమ మేధ విశ్వరూపాన్ని మనం చూడబోతున్నాం. బహుళజాతి ఐటి సంస్థల చుట్టూ సకల వ్యవస్థలు పరిభ్రమించే ధోరణి ఇప్పటికే మొదలైంది. మనకిష్టం వున్నా లేకున్నా ఈ పరిణామం అనివార్యం. కానీ వీటివల్ల ఫ్లోరిడా అమ్మాయి సీవెల్ సెట్జర్ లాగా కృత్రిమ మేధతో కృత్రిమ మానవాకారాలను సృష్టించి, వాటితో సంభాషిస్తూ ఎక్కడెక్కడికో వెళ్లిపోయి, తిరిగి రాలేక ఆత్మహత్య చేసుకునే దుస్థితి మన పిల్లలకొస్తే ఎంత విషాదం మనకు మిగులుతుంది ఇప్పటికే ఆధార్ లాంటివి మన గోప్యతను హరిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలు ఇలాంటి డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థలపై తీవ్ర వ్యతిరేకత ఉండటంతో ముందుకు పోలేకపోతున్నాయి కానీ మనం అలా లేము. రేపు ప్రభుత్వాలు నియంతల పిడికిట్లోకి వెళితే, నిరంతర నిఘాలోకి మనం వెళ్లాల్సి వస్తే ఏమవుతుంది మన జనాభాలో దాదాపు ఒక శాతం ఐటి ఉద్యోగులున్నారు. జిడిపి లో ఏడు శాతం ఐటి నుంచే వస్తోంది. రేపు కృత్రిమ మేధ వీరి ఉద్యోగాలను హరిస్తే మనమేమవుతాం మన యువత ఈ కొత్త సాంకేతికాన్ని ఎలా వాడతారు? మన ప్రభుత్వాలు దీంతో ఏం చేస్తాయి? సంపన్న దేశాలు దీన్ని గుప్పెట్లో పెట్టుకొని ప్రపంచాన్ని ఏ దరకి చేరుస్తాయి? ఐ.టి కంపెనీల అధిపత్యంలోకి రాజ్యాలే వెళ్ళిపోతాయా? వాళ్లే ధరాధిపతులై తెర వెనకనుంచి ఇక ప్రపంచాన్ని నడిపిస్తారా? మనకైతే ఇవేమీ ఇంకా అర్థం కావడం లేదు. కొత్త సాంకేతికాన్ని ఎలా వాడాలి? అనే దగ్గరే తచ్చాడుతున్నాం. ఒకవైపు కారెన్ హావో ('ఎంపైర్ ఆఫ్ ఎ.ఐ' రచయిత్రి) లాంటివారు "ఇది మానవ వ్యతిరేకం. మనిషి స్వీయ మేధతో సాంకేతికతను సృష్టించి దూసుకుపోతుంటే మళ్ళీ ఆ మేధకే కృత్రిమ ప్రత్యామ్నాయం దేనికి?" అంటారు. "కాదు మనకు కొత్తగా 30 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటి 10 లక్షల ఉద్యోగాలు రూపాంతరం చెందుతాయి. అంతే. "ఈ శ్రమ"ను, "నేషనల్ సర్వీస్ పోర్టల్"ను చూడండి, ఎలా 31.5 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులను సామాజిక భద్రతా పథకాలకు చెరువు చేయగలిగిందో! రేపు కృత్రిమ మేధ కూడా అంతే" అంటుంది అంతర్జాతీయ కార్మిక సంస్థ. "అన్ని సవాళ్లకు ప్రభుత్వం సిద్ధం. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ప్రజా పాలన లాంటి ప్రతి రంగానికి కృత్రిమ మేధను విస్తరిస్తాం. మన యువతను దీనికి సన్నద్ధం చేస్తాం. రెండేళ్లలో మన దేశం ప్రపంచానికే పాఠాలు చెప్పగల స్థితిలోకి చేరుకుంటుంది" అంటారు మన ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్. వీటిలో ఎవరి మాట నిజమవుతుంది? ఇదంతా మన విజ్ఞత మీద ఆధారపడి ఉంది. మన అప్రమత్తత మాత్రమే దీనికి జవాబు చెప్ప గల్గుతుంది. ప్రజల కోసమే సైన్సూ, సైన్సు విధానాలూ వున్నంత కాలం ఆధునిక విజ్ఞాన శాస్త్రం మనిషికి తోడుగానే నిలబడుతుంది. మనిషి బలహీనపడితే, సైన్సు సామాన్యుడికి వ్యతిరేకంగా మారితే, అలా మార్చి లబ్ధి పొందగల వారి చేతిలోనే అది బందీ అయితే మానవాళికి శాపంగా మారుతుంది. ఇప్పటిదాకా చరిత్రలో మనం నేర్చుకుంటున్న పాఠం ఇది. కృత్రిమ మేధ మనం కొత్తగా నేర్పబోయే పాఠం కూడా ఇదే!స్వీయ ప్రయత్నం లేకుండా దాన్ని వాడేస్తున్నారు. ఇందులో తమదంటూ బుర్ర ఏమీ వుండడం లేదు. ఈ ధోరణి ఎంత దూరం వెళ్లిందంటే డెన్మార్క్ లాంటి దేశాలు ఫోన్లను, టాబ్ లను, ఇతర డిజిటల్ పరికరాలను చదువుల్లో పిల్లలు వాడరాదని నిషేధం పెట్టాయి. పాత పద్ధతికి మళ్ళీ వెళ్ళిపోతున్నాయి. ఇది ఇక్కడితో ఆగడం లేదు. మన పరిశోధన రంగానికి కూడా పాకి దాన్ని సైతం భ్రష్టు పట్టిస్తోంది. గత రెండేళ్లుగా ఇబ్బడి ముబ్బడిగా పరిశోధనా పత్రాలు వెలువడ్డానికి కారణం మన అన్వేషణలు పెరగడం కాదు, కృత్రిమ మేధ అందిస్తున్న రెడీమేడ్ సమాచారం మాత్రమేనంటున్నారు తప్పుడు పద్ధతులు, ఎక్కడెక్కడి చెత్తా పరిశోధనగా మారడం ఈ రోజుల్లో సాధారణం అయిపోయాయనీ, చివరికి ఇది మన మేధా సంపత్తి మీదా, నిజాయితీగా కష్టించి చేసే అన్వేషణల మీదా తీవ్ర ప్రభావం కలిగిస్తున్నాయనీ ఆందోళన మొదలైంది. గల్‌గోటియా విశ్వవిద్యాలయం వారి



చైనా కృత్రిమ కుక్క ఎలా మన పరువు తీసిందో చూచాం. క్రమంగా మన విద్యాసంస్థలు కూడా దీనికి తగినట్టే మారిపోతున్నాయి. స్వీయ పఠనం, రచన, ఆలోచన, వ్యక్తీకరణలకు మన చదువుల్లో కాలం చెల్లుతోంది. కార్పొరేట్ నైపుణ్యాలు అందించడమే మన గొప్ప గొప్ప విశ్వవిద్యాలయాలకు సైతం పరమావధిగా మారుతోంది. దీంతో భాషలకు, సామాజిక శాస్త్రాలకు తావు లేకుండా పోతోంది. సర్వం స్టెమ్ (ఎస్.టి.ఇ.ఎమ్) మయమవుతోంది. భాషను పోగొట్టుకున్న విద్యావంతులు ఏమవుతారు? సామాజిక శాస్త్రాలు చదవని పిల్లల మానసిక స్థితి ఎలా వుంటుంది? ఊహలు, కలలు, భావోద్వేగాలు లేని జీవితం సారహీనంగా మారదా? మనిషిని మనిషి గాకుండా చేసి డొల్లగా మార్చదా? చివరికి మనిషి యంత్రంగా మారిపోడా? ఆఖరికిది హోమోసేపియన్ల అంతానికి దారి తీసినా ఆశ్చర్యం వుండదు గదా! మన దగ్గర ఎంత సాంకేతిక పరిజ్ఞానం ఎన్ని సులభ పద్ధతులు, ఏ వేగం వున్నాయని కాదు. ఇవన్నీ ఎంత మానవ కేంద్రంగా ఉన్నాయన్నది ముఖ్యం. మనిషికి ఎంత గౌరవం, ఎంత సామర్థ్యం, ఎంత విచక్షణ అందిస్తాయన్నది కీలకం. అంతిమంగా ఇవి మనల్ని సమానత్వం, సామాజిక న్యాయాల వైపు నడిపిస్తాయా మరిన్ని గోడలు నిర్మిస్తాయా అన్నది అసలు విషయం. మనలాంటి ఇప్పుడే ఎదుగుతున్న దేశాల్లో ఈ సమస్యలు మరింత క్లిష్టంగా వుంటాయి. మన సమాజమే ఎగుడుదిగుడు సమాజం మనవి అరకొర చదువులు. మిడిమిడి జ్ఞానపు మధ్య తరగతి మంచీచెడుల్ని వింగడిస్తున్న కాలం మనది. ప్రైవేటు రంగం ఏ అదుపూ బాధ్యతా లేకుండా సకల రంగాల్లోకి అల్లుకుపోయిన దేశం మనది. ఇప్పటికే మన దేశంలో 80 కోట్ల వైఫై కనెక్షన్లున్నాయి. దాదాపు పది కోట్ల మంది నిత్యం చాట్ పిజిటి వాడే వాళ్ళున్నారు. అయినా ఈ రంగంలో మనవి ఇంకా ఓనమాలే! రాబోయే రెండేళ్లలో కృత్రిమ మేధ విశ్వరూపాన్ని మనం చూడబోతున్నాం. బహుళజాతి ఐటి సంస్థల చుట్టూ సకల వ్యవస్థలు పరిభ్రమించే ధోరణి ఇప్పటికే మొదలైంది. మనకిష్టం వున్నా లేకున్నా ఈ పరిణామం అనివార్యం. కానీ వీటివల్ల ఫ్లోరిడా అమ్మాయి సీవెల్ సెట్జర్ లాగా కృత్రిమ మేధతో కృత్రిమ మానవాకారాలను సృష్టించి, వాటితో సంభాషిస్తూ ఎక్కడెక్కడికో వెళ్లిపోయి, తిరిగి రాలేక ఆత్మహత్య చేసుకునే దుస్థితి మన పిల్లలకొస్తే ఎంత విషాదం మనకు మిగులుతుంది ఇప్పటికే ఆధార్ లాంటివి మన గోప్యతను హరిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలు ఇలాంటి డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థలపై తీవ్ర వ్యతిరేకత ఉండటంతో ముందుకు పోలేకపోతున్నాయి కానీ మనం అలా లేము. రేపు ప్రభుత్వాలు నియంతల పిడికిట్లోకి వెళితే, నిరంతర నిఘాలోకి మనం వెళ్లాల్సి వస్తే ఏమవుతుంది మన జనాభాలో దాదాపు ఒక శాతం ఐటి ఉద్యోగులున్నారు. జిడిపి లో ఏడు శాతం ఐటి నుంచే వస్తోంది. రేపు కృత్రిమ మేధ వీరి ఉద్యోగాలను హరిస్తే మనమేమవుతాం మన యువత ఈ కొత్త సాంకేతికాన్ని ఎలా వాడతారు? మన ప్రభుత్వాలు దీంతో ఏం చేస్తాయి? సంపన్న దేశాలు దీన్ని గుప్పెట్లో పెట్టుకొని ప్రపంచాన్ని ఏ దరకి చేరుస్తాయి? ఐ.టి కంపెనీల అధిపత్యంలోకి రాజ్యాలే వెళ్ళిపోతాయా? వాళ్లే ధరాధిపతులై తెర వెనకనుంచి ఇక ప్రపంచాన్ని నడిపిస్తారా? మనకైతే ఇవేమీ ఇంకా అర్థం కావడం లేదు. కొత్త సాంకేతికాన్ని ఎలా వాడాలి? అనే దగ్గరే తచ్చాడుతున్నాం. ఒకవైపు కారెన్ హావో ('ఎంపైర్ ఆఫ్ ఎ.ఐ' రచయిత్రి) లాంటివారు "ఇది మానవ వ్యతిరేకం. మనిషి స్వీయ మేధతో సాంకేతికతను సృష్టించి దూసుకుపోతుంటే మళ్ళీ ఆ మేధకే కృత్రిమ ప్రత్యామ్నాయం దేనికి?" అంటారు. "కాదు మనకు కొత్తగా 30 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటి 10 లక్షల ఉద్యోగాలు రూపాంతరం చెందుతాయి. అంతే. "ఈ శ్రమ"ను, "నేషనల్ సర్వీస్ పోర్టల్"ను చూడండి, ఎలా 31.5 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులను సామాజిక భద్రతా పథకాలకు చెరువు చేయగలిగిందో! రేపు కృత్రిమ మేధ కూడా అంతే" అంటుంది అంతర్జాతీయ కార్మిక సంస్థ. "అన్ని సవాళ్లకు ప్రభుత్వం సిద్ధం. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ప్రజా పాలన లాంటి ప్రతి రంగానికి కృత్రిమ మేధను విస్తరిస్తాం. మన యువతను దీనికి సన్నద్ధం చేస్తాం.

# శ్రీ శ్రీ వీరభద్రస్వామి మహోత్సవం







**నందవరం పల్లె వెలుగు మార్చి 24**

నందవరం మండలం & గ్రామంలో ఆధ్యాత్మిక వైభవం నెలకొల్పే మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.(శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం నూతన గోపుర కలశం మరియు ప్రత్యేక పూజ ఈ కార్యక్రమం గ్రామంలో భక్తి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా వైస్సార్సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి రాష్ట్రా రైతు విభాగ అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి మరియు గ్రామ పెద్దలు ఆహ్వానించి, నాయకులు శాలువాలతో సత్కరించి, సంప్రదాయబద్ధంగా గౌరవించారు. గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి ఆలయం అభివృద్ధి పనుల్లో భాగంగా ఈ గోపుర కలశం మరియు ముఖద్వార ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించబడింది ఈ మహోత్సవం ద్వారా గ్రామానికి మరింత ఆధ్యాత్మిక కాంతి చేకూరుతుందని, భక్తుల సందర్శన పెరిగి గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ, దేవాలయాలు కేవలం ఆరాధన స్థలాలు మాత్రమే కాకుండా, సమాజంలో ఐక్యత, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు కేంద్రబిందువులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో సంపత్ గౌడ్,బసవ రాజ్ గౌడ్, రమేశప్ప గౌడ్,వేమరెడ్డి గౌడ్ ,చుక్క మల్లేష్ , కోట జంబు మల్లప్ప గౌడ్, శ్రీధర్ గౌడ్ మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విశాఖలో ఆర్టిసి బస్సుల కొరత తీర్చాలి




**విద్యార్థుల ర్యాలీ, ధర్నా**

**పల్లెవెలుగు (మార్చి 25):--**

విశాఖపట్నం జిల్లాలో విద్యార్థులు, ప్రయాణికులు బస్సుల కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను తక్షణం పరిష్కరించి అదనపు బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ విశాఖలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి ఆర్టిసి రీజనల్ మేనేజర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్ఎం కార్యాలయం ముందు విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలో ఆర్టిసి బస్సుల కొరత తీవ్రంగా ఉందని, విద్యార్థులు గంటల తరబడి బస్ స్టాప్‌లలో వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. దీంతో విద్యార్థులు తరగతులకు సమయానికి చేరుకోలేక క్లాసులు మిస్ అవుతున్నారన్నారు. తిరిగి ఇంటికి వెళ్లడంలోనూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగర ప్రజలు బస్సుల కొరతతో ఇబ్బందులు పడుతుండగా, సుమారు 30 ప్రభుత్వ బస్సులను గీతం ప్రైవేట్ యూనివర్సిటీకి కాంట్రాక్టుకు ఇవ్వడం అన్యాయమన్నారు. ఆ కాంట్రాక్ట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం శ్రద్ధ చూపడంలేదని విమర్శించారు. విద్యార్థుల ధర్నా స్థలానికి ఆర్టిసి రీజనల్ మేనేజర్ బి అప్పలనాయుడు వచ్చి వారి డిమాండ్లపై స్పందిస్తూ, జులై ఒకటి నుంచి విశాఖ జిల్లాకు అదనంగా వంద బస్సులు ఏర్పాటు చేస్తామని, గీతం యూనివర్సిటీ కాంట్రాక్ట్‌పై ఉన్నతాధికారులతో చర్చించి రద్దు చేసే చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నిఖిల్, నరేష్, తులసి, ప్రగతి, భరత్, సూర్య, తరుణ్ పాల్గొన్నారు.

# భాగ్యనగరంలో అతిపెద్ద డాల్బీ సినిమా థియేటర్





తెలంగాణ : సినిమా లవర్స్ కోసం హైదరాబాద్‌లో ఇప్పటికే రకరకాల టెక్నాలజీతో కూడిన సినిమా థియేటర్స్ అందుబాటులోకి వచ్చాయి. ప్రసాద్ ఐమాక్స్, ఎఎంబి సినిమాస్, ఎపిక్ స్క్రీన్, లాంటి థియేటర్లున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల ప్రజలకు సినిమా అంటే ఎంత ఇష్టమో తెలిసిందే. అటు ఓటీటీ అయినా థియేటర్ అయినా సినిమాను అభిమానిస్తారు. ఈ క్రమంలో సినీ అభిమానులకు ఓ శుభవార్త. అల్లు సినిమాస్.. దేశంలోనే అత్యంత పెద్దదైన మొదటి డాల్బీ సినిమా స్క్రీన్ ను హైదరాబాద్ లో ప్రారంభించనుంది. భాగ్య నగర ప్రజలకు సరికొత్త సౌండ్ సిస్టమ్ తో ఊహించని అనుభూతిని పంచనుంది. ఈ డాల్బీ సినిమా స్క్రీన్ ఏకంగా 75 అడుగుల వెడల్పుతో ఉంటుంది. అత్యుత్తమ విజువల్స్ కోసం ఇందులో డాల్బీ విజన్, డాల్బీ 3 డీ ప్రొజెక్షన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. 'ధురంధర్2' ప్రీమియర్స్‌తో ఓపెన్ కానున్న బుకింగ్ 'అల్లు సినిమాస్'లో ఆసియాలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్ కలిగిన థియేటర్ ప్రారంభానికి సిద్ధమైంది. ఈ థియేటర్ విశేషాలను అల్లు సినిమాస్ టీం అధికారికంగా పంచుకుంది. ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ధురంధర్2' ప్రీమియర్స్‌తో ఇందులో బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి. అల్లు సినిమాస్ 'డాల్బీ స్క్రీన్' విశేషాలివే..! హైదరాబాద్ సమీపంలోని కోకాపేటలో 'అల్లు సినిమాస్' డాల్బీ థియేటర్ నిర్మించారు. తెలుగు రాష్ట్రాల్లో నిర్మించిన మొదటి డాల్బీ థియేటర్ కాగా, దేశంలో మూడోది. ఇప్పటివరకూ పుణె, బెంగళూరులలో మాత్రమే 'డాల్బీ విజన్' కలిగిన స్క్రీన్స్ అందుబాటులో ఉన్నాయి. పుణెలోని సిటీ ప్రైడ్‌లో ఉన్న మొదటి డాల్బీ సినిమాస్ స్క్రీన్ సైజ్ 55 అడుగుల వెడల్పు, 26.2 అడుగుల ఎత్తు ఉండగా, బెంగళూరులోని ఏఎంబీ సినిమాస్‌లో ఉన్న స్క్రీన్ సైజ్ 65 అడుగుల వెడల్పుతో ఉంది. ఇప్పుడు 'అల్లు సినిమాస్'లో అందుబాటులోకి రానున్న డాల్బీ విజన్ స్క్రీన్ ఆసియాలోనే అతిపెద్దది. ఏకంగా 75 అడుగుల డీసీఐ ఫ్లాట్ స్క్రీన్‌తో దీనిని తీర్చిదిద్దారు. 'అల్లు సినిమాస్'లో మొత్తం నాలుగు స్క్రీన్‌లు ఉండగా, స్కీన్-1లో డాల్బీ విజన్ సౌలభ్యం ఉంది. దీని సీటింగ్ సామర్థ్యం 644. 'ధురంధర్: ది రివెంజ్' మూవీ ప్రీమియర్స్‌తో ప్రేక్షకులకు అనుమతి ఇచ్చే అవకాశం.

# నిజాయితీ చాటుకున్న హోంగార్డు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్య క్షేత్రంలో స్వామి అమ్మవార్ల దైవదర్శనార్థం హైదరాబాద్ చెందిన శ్రీనివాస్, కుటుంబ సభ్యులు వచ్చారు. బుధవారం పెద్ద కోనేరు వద్ద తమ హ్యాండ్ బ్యాగ్ను మర్చిపోయారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు నాయక్ ఆ హ్యాండ్ బ్యాగ్ లో తెరిచి చూడగా, అందులో ఒక ఐఫోన్ తో పాటు రెండు చరవాణిలు, రూ. 10 వేల నగదు ఉన్న విషయాన్ని గుర్తించారు.ఆలయ ఏఈఓ మధుకు సమాచారం అందజేశారు. వెంటనే భక్తుల వివరాలు సేకరించి ఏఈఓ మధు చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఏఈఓ హోంగార్డును అభినందించారు.

# ఇంటి పన్నుపై అవగాహన కార్యక్రమం



**బేతంచెర్ల పల్లెవెలుగు (మార్చి 25):--**

బేతంచెర్ల మండలంలోని రంగాపురం మరియు కోలుములపల్లి గ్రామపంచాయతీ నందు 100% పన్నులు వసూలు చేయుటకు ఈరోజు జిల్లా పంచాయతీ అధికారి ఖూా లలిత బాయ్, నంద్యాల వారు మరియు ణఖూ/ఖూూా శివ రెడ్డి మరియు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ ఫాజుల్ రహిమాన్ మరియు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లి కార్జున ,గ్రామ పంచాయతీ లోని పంచాయతీ అభివృద్ధి అధికారులకు మరియు బిల్ కలెక్టర్లకు, 100 శాతం స్వర్ణ పంచాయతీ పోర్టల్ నందు టాక్స్ నైన్ టాక్స్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం అయినది. మరియు ఇంటింటికి వెళ్లి హౌస్ టాక్స్ మీద అవగాహన కల్పించడం జరిగినది.?

# ఒంటిమిట్టలో హరిద్ర ఘటన



**పల్లెవెలుగు (మార్చి 25):--**

నేడు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జెఇఒ. ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం హరిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటి నుంచి ఏప్రిల్ ఐదు వరకు నిర్వహించనున్న బ్రహోత్సవాలకు గురువారం రాత్రి అంకురార్పణ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి విచ్చేసే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను టిటిడి జెఇఒ వి.వీరబ్రహ్మం, ఎస్పి నచికేత్ విశ్వనాథ్, సివిఎస్ఒ మురళీకష్ణలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టిటిడి, జిల్లా అధికారులు బుధవారం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, కళ్యాణ వేదిక వద్ద ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు, గ్యాలరీలు, యాత్రికులకు అందించనున్న అన్నప్రసాదం కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం మాట్లాడుతూ.. శ్రీరామనవమి సందర్భంగా 50 నుండి 60 వేల మంది యాత్రికులు దర్శనానికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఎస్పి నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. సుమారు 3000 మంది పోలీసులతో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ భావన, రాజంపేట ఎఎస్పి రామనాథ్ హెగ్డే, సిఐ టి.వి.సత్యనారాయణ, ఎస్ఇ మనోహరం, ఎస్ఇ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇఒలు ఎ.ప్రశాంతి, ఎ.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ





ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

నందవరం పల్లె వెలుగు మార్చి 24

నందవరం మండల పరిధిలోని చిన్నకొత్తిలి గ్రామంలో నిర్వహించిన రైతన్నడ మీకోసం వారోత్సవాలు డోర్ టు డోర్ కార్యక్రమం । అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె కృష్ణమ్మ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గ్రామంలో రూ.55 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద ఈ సంవత్సరానికి రైతులకు వ్యవసాయ అవసరాల కోసం ప్రభుత్వం రూ. 20,000 ఆర్థిక సహాయం విడుదల చేసిన విషయాన్ని గ్రామ ప్రజలకు వివరించి, రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై అవగాహన కల్పించారు. –ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి తనయుడు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి తో కలిసి చిన్నకొత్తిలి గ్రామంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నదని పేర్కొన్నారు. తాను టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి తాగునీటి సరఫరా, కొత్త రోడ్లు, కాలువలు, పారిశుధ్యం, ప్రజా సమస్యలు మరియు ఇతర ప్రభుత్వ పథకాల అమలుపై సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్



యాడ్ చైర్మన్ మాధవరావు, మండల అధ్యక్షులు ఖాసిం వలి, బండే గురుస్వామి, రైస్ మిల్ నారాయణరెడ్డి , సత్యరెడ్డి, సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, రాయచోటి రామకృష్ణారెడ్డి, ఎస్సై తిమ్మారెడ్డి, ఎంపీడీవో వై ,పుల్లయ్య, యు ,ఆర్, డి ,సందీప్, పంచాయత్ సెక్రెటరీ రెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా వ్యాప్తంగా బెట్టింగ్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు : ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

మార్చి 28 నుండి ప్రారంభమయ్యే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లను ఆసరాగా చేసుకొని, అమాయక ప్రజలు మరియు యువతను లక్ష్యంగా చేసుకుని "సులభంగా డబ్బు సంపాదించవచ్చు" అనే మాయ మాటలతో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.కర్నూలు జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు.అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని డబ్బు ఆశ చూపించి ఎవరైనా బెట్టింగ్ నిర్వహించినా లేదా ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా ఉపేక్షించబోమన్నారు. చట్టపరమైన చర్యలు...ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కర్నూలు జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 కు గాని,డయల్ 100 కు గాని,కర్నూలు కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9121101100 కు జిల్లా ప్రజలు సమాచారం ఇవ్వాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కర్నూలు ఎస్పీ యువతకు విజ్ఞప్తి చేశారు.యువకులు కొందరు క్రికెట్ బెట్టింగ్‌కు బానిసై అప్పుల పాలవుతూ, తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తమ పై ఆధార పడిన కుటుంబాల గురించి ఆలోచించాలన్నారు .బెట్టింగ్ వల్ల కొంతమంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురై, ఆత్మహత్యల వరకు వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. యువత తమ లక్ష్యాల పై దృష్టి పెట్టి, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా ఉన్నతంగా జీవించాలని సూచించారు.యువకులు బెట్టింగ్ కేసుల్లో ఇరుక్కొని జీవితాలను దుర్భరం చేసుకోవద్దని, తమ తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా జీవించాలని సూచించారు.బెట్టింగ్ రాయుళ్ల మోసపూరిత వలలో పడకుండా యువకులు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# జహీరాబాద్ మున్సిపల్ పారిశుద్ధ కాంటాక్ట్ కార్మికులు సీఐటీయూ యూనియన్ లో నుండి ఏఐటీయూసీ యూనియన్ లో పలువురు చేరిక



జహీరాబాద్ మునిసిపల్ పారిశుద్ధ కాంటాక్ట్ కార్మికులు బుధవారం రోజు ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి కే నర్సింలు ఆధ్వర్యంలో పలువురు కార్మికులు సిఐటియు యూనియన్ లో నుండి ఏఐటీయూసీ యూనియన్ లోకి చేరడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి కే నర్సింలు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏఐటీయూసీ ఎర్రజెండా ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలిచి వారి సమస్యలపై అనునిత్యం పోరాడుతుందని కార్మికుల శ్రేయస్సు కొరకు పాటుపడే ఏఐటీయూసీ యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుందని ఆయన అన్నారు సిఐటియు యూనియన్ లో నుండి ఏఐటిసి యూనియన్ లో కార్మికులు చేరడం చాలా సంతోషమని ఆయన అన్నారు. కార్మికుల పట్ల అనునిత్యం ఏఐటీయూసీ పనిచేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై అనునిత్యం పోరాడుతామని కార్మికులు ప్రాణాలు లెక్కచేయకుండా సాధించుకొని తెచ్చుకున్న కార్మిక చట్టాలను దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం వాటిని నాలుగు కోడులుగా విభజించి కార్మిక వర్గాన్ని అణిచివేస్తుందని ఆయన అన్నారు. జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ మరియు వాటర్ సప్లై కార్మికులగ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికుల పిఎఫ్ మరియు ఈఎస్ఐ లకు సంబంధించినా వాటిపై పోరాడుతామని ఆయన అన్నారు అధికారుల నిర్లక్ష్యం వలన కార్మికులకు సంబంధించిన పిఎఫ్ మరియు ఈఎస్ఐ సంస్థలకు చెల్లించవలసిన అమౌంట్ను 15 నెలలుగా చెల్లించకపోవడం దురా దృష్టమని కార్మికుల అధికారులు వారి ఉసురు పోసుకుంటున్నారని ఆయన అన్నారు. కొందరు కార్మికులు 2002 సంవత్సరం నుంచి విధులు నిర్వహిస్తున్న వారి యొక్క పీఎఫ్ డబ్బులు కట్టలేదు అధికారులు అందులో కొందరి కార్మికులకు సంబంధించి రెండు సంవత్సరాల పిఎఫ్ డబ్బులు మాత్రమే జమ చేయడం జరిగింది. మరికొందరు కార్మికులు మరణించిన వారి యొక్క పిఎఫ్ డబ్బులు సరైన సమయంలో సంస్థలకు చెల్లించకపోవడంతో మరణించిన వారి యొక్క కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పిఎఫ్ కొరకై మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఎవరూ వారిని పట్టించుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు.

# మహానందిలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



మహానంది, పల్లె వెలుగు

మహానందిలోని ఈశ్వర్ నగర్ కాలనీలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. రూ.10 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ పనులను టీడీపీ,మండల జనసేన నేతలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ..శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. గ్రామాల ప్రగతికి ఆయన అందిస్తున్న సహకారం ఎనలేనిదని కొనియాడారు.

# వివిధ గ్రామాల్లో వివాహ వేడుకలలో వైయస్సార్ నాయకులు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 25



ఎమ్మిగనూరు, ముగతి, కోటేకల్, మంత్రాలయం ప్రాంతాల్లో జరిగిన వివాహ కార్యక్రమాలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ & ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు డి. నజీర్ అహమ్మద్, ఎమ్మిగనూరు మండలం యువజన విభాగ అధ్యక్షుడు బనవాసి బసిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, పట్టణ కార్యదర్శి గురువ మాభాష, తిమ్మాపురం గ్రామ కమిటీ చైర్మన్ వీరాంజనేయులు, అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనతో ప్రణాళికలకు బలం : కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



జనగణనతో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వాలు రూపొందించే ప్రణాళికలకు బలం చేకూరుతుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో జనగణన అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం చెక్పోస్ట్ సమీపంలో ఫీల్డ్ ట్రైనర్లు చేపడుతున్న సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మే 1 నుండి 30 వరకు తొలి విడతగా గృహ జాబితా తయారీ, గృహ గణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక వివరాలు సేకరించడం జరుగుతుందని, భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఇది కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. జనాభా గణాంకాల ఆధారంగా మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్య, పన్నుల ప్రణాళికలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు.ఇప్పటికే సిబ్బందిని శిక్షణ ఇచ్చి సిద్ధం చేస్తున్నామని, ప్రస్తుతం నగర పరిధిలో గృహాల వారీగా సరిహద్దుల నిర్ధారణ, బ్లాక్ విభజన వంటి ప్రాథమిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. గణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, సెన్సస్ అధికారి ఎస్.ఇశ్రాయోలు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguews9@gmail.com